# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 173, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 31 - ఆగష్టు - 2024




## రాయ్‌బరేలీ, వయనాడ్‌లో పోటీ కోసం రాహుల్‌గాంధీకి రూ. 1.4 కోట్లు ఇచ్చిన పార్టీ

అభ్యర్థులకు ఇచ్చిన పార్టీ ఫండ్ వివరాలను ఈసీకి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ

రాహుల్‌కు ఒక్కో స్థానానికి రూ. 70 లక్షలు అందజేత

నటి కంగనపై పోటీ చేసిన విక్రమాదిత్యకు అత్యధికంగా రూ. 87 లక్షలు

## పాకిస్థాన్‌తో చర్చలు జరిపే అంశంపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు




పాక్‌తో పదే పదే చర్చలు జరిపే కాలం ముగిసిందన్న జైశంకర్

పాక్‌కు తగిన విధంగా బదులిస్తామన్న విదేశాంగ మంత్రి

జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 ముగిసిన కథ అన్న జైశంకర్


# అమ్మాయిల వాష్ రూంలో సీక్రెట్ కెమెరా... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

- కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో సీక్రెట్ కెమెరా కలకలం
- వాష్ రూంలో హిడెన్ కెమెరా ఘటనపై వెంటనే దర్యాప్తు చేయాలన్న చంద్రబాబు
- కాలేజిని పరిశీలించిన ప్రత్యేక పోలీసు బృందం



**అమరావతి,:** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిల వాష్ రూంలో సీక్రెట్ కెమెరా ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే విచారణ జరపాలని ఆదేశించారు. విద్యార్థినుల హాస్టల్ వాష్ రూంలో హిడెన్ కెమెరా ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలంటూ జిల్లాకు చెందిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు చంద్రబాబు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ ఇంజనీరింగ్ కాలేజికి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూనే ఉన్నారు. కలెక్టర్, ఎస్పీలతో ఫోన్ లో మాట్లాడారు. విద్యార్థినుల ఆవేదన, ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని వేగంగా విచారణ జరపాలని తెలిపారు. సీక్రెట్ కెమెరాల ద్వారా చిత్రీకరణ జరిగిన విషయం నిర్ధారణ అయితే, అందుకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది మన ఇంట్లో ఆడబిడ్డలకు వచ్చిన కష్టం అని భావించి, నిజాలు నిగ్గుతేల్చాలని పేర్కొన్నారు.

## దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు



- వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చిన పవన్ కల్యాణ్
- స్థానిక వృక్ష జాతుల మొక్కలనే నాటాలని పవన్ సూచన

కోనోకార్పస్ జాతి మొక్కలతో దుష్ప్రభావం ఉందని అరబ్ దేశాలే వద్దనుకున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్

**అమరావతి,:** దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈరోజు పవన్ కల్యాణ్ వీడియో సందేశం ఇచ్చారు. పచ్చదనంతో రాష్ట్రమంతా కళకళలాడాలని, అదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం చేర్చేలా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో 50 శాతానికి పచ్చదనం పెరగాలని కూటమి ప్రభుత్వం.

## టార్గెట్ కాంగ్రెస్.. మళ్లీ జనంలోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టే యోచన

త్వరలోనే జిల్లాల పర్యటనకు కేసీఆర్

అధినేత పర్యటన వార్తలతో కేడర్‌లో ఉత్సాహం


వివరాలు 2లో..

**హైదరాబాద్, :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోమారు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వల్ల రైతులు పూర్తిస్థాయిలో లబ్ధి పొందలేకపోయారని భావిస్తున్న కేసీఆర్.. ప్రజల్లోకి వెళ్లి రేవంత్ ప్రభుత్వాన్ని ఎండగట్టనున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన

# భారత న్యాయ వ్యవస్థపై నాకు అత్యంత గౌరవం ఉంది

- కవిత విడుదల తర్వాత రేవంత్ వ్యాఖ్యల వివాదం
- బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఒప్పందం కారణంగానే బెయిల్ వచ్చిందన్న రేవంత్
- రేవంత్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు




**హైదరాబాద్, :** భారత న్యాయ వ్యవస్థపై తనకు అత్యంత గౌరవం, పూర్తి విశ్వాసం వున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆగస్ట్ 29న కొన్ని పత్రికలు రాసిన కథనాలు... గౌరవనీయ న్యాయస్థానం యొక్క న్యాయపరమైన విజ్ఞతను తాను ప్రశ్నిస్తున్నాననే అభిప్రాయం తనపై కలిగేలా చేసిందనే విషయాన్ని అర్థం చేసుకోగలనని ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. న్యాయ వ్యవస్థను తాను ఎంతో విశ్వసిస్తాననే విషయాన్ని మరోసారి గట్టిగా చెపుతున్నానని రేవంత్ అన్నారు. మీడియాలో వచ్చిన కథనాల పట్ల తాను బేషరతుగా విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. తనకు సంబంధం లేని వ్యాఖ్యలను తనకు ఆపాదించారని విమర్శించారు. న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రత పట్ల తనకు అత్యున్నత గౌరవం ఉందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని దృఢంగా విశ్వసించే వ్యక్తిగా... న్యాయ వ్యవస్థను ఎప్పటికీ గౌరవిస్తూనే ఉంటానని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... బీఆర్ఎస్, బీజేపీల ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందంటూ రేవంత్ అన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేత తరపు న్యాయవాది ప్రస్తావించగా...

## ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ

ఘటనపై శిరస్సు వంచి క్షమాపణలు చెప్పిన ప్రధాని మోదీ

శివాజీ కేవలం మహారాజు మాత్రమే కాదని, గౌరవనీయ వ్యక్తి అన్న ప్రధాని

గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే మనకు గొప్పది ఏదీ లేదని వ్యాఖ్య



## కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల తీరును ఆ పార్టీల కార్యకర్తలు అర్థం చేసుకోవాలని సూచన


వివరాలు 2లో..

## ఖర్గే గారూ... తెలంగాణ ప్రభుత్వానికీ సలహా ఇవ్వండి



- ఇంటిని కూల్చి నిరాశ్రయులుగా చేయడం అమానవీయమని గతంలో ఖర్గే ట్వీట్
- తెలంగాణలో ఇప్పుడు అలానే జరుగుతోందంటూ కేటీఆర్ ట్వీట్
- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలకాలంటూ ఖర్గేకు సూచన

**హైదరాబాద్, :** ఖర్గే గారూ... మీరు చెప్పినట్లుగా ఒకరి ఇంటిని కూల్చేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులుగా చేయడం అమానవీయం, అన్యాయం అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. మహబూబ్ నగర్ పట్టణ సమీపంలో ఇళ్లను కూల్చివేసిన ఘటనపై కేటీఆర్

## చంద్రబాబు.. ఇకనైనా మేల్కోండి



" చంద్రబాబుగారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి

**అమరావతి,:** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. కాలేజ్ హాస్టల్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాల ఘటన కలకలం రేపుతోంది.

## కడప మీద ఫోకస్ పెట్టిన చంద్రబాబు, 47 మందిపై నిఘా పెట్టిన వైసీపీ, క్లైమాక్స్ లో


వివరాలు 2లో..

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడపలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలపై వైసీపీ అలర్ట్ అయ్యింది. వైసీపీకి చెందిన జడ్పీటీసీ సభ్యులపై అనేక అనుమానాలు పెంచుకున్న ఆపార్టీ నాయకులు వార్త ఇప్పుడు వారితో టచ్ లోకి వచ్చారని సమాచారం. కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డిని కడప జడ్పీ చైర్మన్ అభ్యర్థి అని ఆపార్టీ నాయకులు ప్రకటించారు.

# కడప మీద ఫోకస్ పెట్టిన చంద్రబాబు, 47 మందిపై నిఘా పెట్టిన వైసీపీ, క్లైమాక్స్ లో

మొదటి పేజి తరువాయి

కడప జిల్లాలోని బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవిందరెడ్డిని కడప జడ్పీ చైర్మన్ అభ్యర్థి అని ఆపార్టీ నాయకులు ప్రకటించారు. బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవింద రెడ్డి కడప జడ్పీ చైర్మన్ గా ఎన్నిక కావడం ఆ పార్టీలోనే కొందరికి ఇష్టం లేదని తెలిసింది. ఇదే సమయంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యుడు రామగోవింద రెడ్డి ద్వారా భారీ ఎత్తున జడ్పీటీసీ సభ్యులకు నగదు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు ఆ పార్టీకి చెందిన జడ్పీటీసీ సభ్యులు పార్టీ పారకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిసింది గత వైసీపీ ప్రభుత్వంలో కూడా ఎన్నడూ లేనివిధంగా జడ్పీటీసీ సభ్యులకి ఆ పార్టీ నాయకులు నిధులు కేటాయిస్తున్నారని, విందు భోజనాలు పెడుతున్నారని, ఒక్కొక్కరికి సుమారు పది లక్షల వరకు నిధులు కేటాయిస్తున్నారని, వారిని దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని వెలుగు చూసింది. కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో వైసీపీకి చెందిన జడ్పీటీసీ సభ్యులు ఇతర పార్టీల్లోకి వెళ్ళిపోకుండా ఆ పార్టీ నాయకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50 మంది జడ్పీటీసీ



సభ్యులు ఉన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో 50 మంది జడ్పీటీసీ సభ్యుల్లో 49 మంది వైసీపీ నుంచి ఎన్నికైన జడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. గోపవరం మంచి మాత్రమే టీడీపీ నుంచి జడ్పీటీసీ సభ్యుడు ఎన్నికయ్యారు. ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ పదవికి ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజీనామా చేయడంతో ఇప్పుడు ఆ జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఎన్నికలు జరుగుతున్నాయి. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జడ్పీటీసీ పదవికి కూడా రాజీనామా చేయడంతో ఖాళీ అయ్యింది. పులివెందుల జడ్పీటీసీ సభ్యుడు మహేశ్వర్ రెడ్డి చనిపోవడంతో అది కూడా ఖాళీగా ఉంది. ఇప్పుడు మొత్తం 47 మంది జడ్పీటీసీ సభ్యులు వైసీపీలో ఉన్నారు. ఉమ్మడి కడప జిల్లా పరిషత్ లో మొత్తం 47 మంది జడ్పీటీసీ సభ్యులు ఉన్నా చైర్మన్ పదవి ఎన్నిక విషయంలో వైసీపీ నాయకులకు అనేక అనుమానాలు ఉన్నాయని వెలుగు చూసింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో జడ్పీటీసీ సభ్యులు ఇతర పార్టీల్లోకి వెళ్ళిపోతారనే అనుమానంతో వైసీపీ నాయకులు బయపడిపోతున్నారని తెలిసింది. కోర్టును ఆశ్రయించి కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు జరిపించాలని, ఎట్టి పరిస్థితులో జిల్లా చైర్మన్ పదవిని వదులుకోకూడదని వైసీపీ నాయకులు నిర్ణయించారని తెలిసింది. లేదంటే మొదటికే మోసం వస్తుందని, చాలా మంది టీడీపీలోకి జంప్ అయిపోయే అవకాశం ఉందని తెలుసుకున్న వైసీపీ నాయకులు ఆ జడ్పీటీసీ సభ్యులు పార్టీ మారకుండా అనేక ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. కడప జిల్లా పరిషత్ చైర్మన్ గా పనిచేసిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట నుండి వైసీపీ టికెట్ పై అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఎమ్మెల్యే అయిన విషయం తెలిసిందే. ఆకేపాటి అమర్నాథరెడ్డి రాజీనామాతో కడప జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు జరుగుతున్నాయి.

## రాయ్‌బరేలీ, వయనాడ్‌లో పోటీ కోసం రాహుల్‌గాంధీకి రూ. 1.4 కోట్లు ఇచ్చిన పార్టీ

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి రెండు చోట్లా విజయం సాధించారు. ఈ ఎన్నికల సందర్భంగా రాహుల్‌కు పార్టీ నుంచి ఎంత మొత్తం అందిందన్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి తెలియజేసింది. ఒక్కో స్థానం కోసం రాహుల్‌కు రూ. 70 లక్షల చొప్పున మొత్తం రూ. 1.4 కోట్లను పార్టీ ఫండ్‌గా ఇచ్చినట్టు తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బరిలోకి దిగిన బీజేపీ అభ్యర్థి, బాలీవుడ్ నటి కంగన రనౌత్‌పై పోటీ చేసిన విక్రమాదిత్య సింగ్ పార్టీలోనే అత్యధికంగా రూ. 87 లక్షలు అందుకున్నారు. బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీని ఓడించిన కిషోరీలాల్ శర్మ, కేసీ వేణుగోపాల్ (అళప్పుళ, కేరళ), మాణికం ఠాగోర్ (విరుధునగర్, తమిళనాడు), కర్ణాటకలోని గుల్బర్గా నుంచి బరిలోకి దిగిన రాధాకృష్ణ, పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ సాహిబ్ నుంచి పోటీ చేసిన విజయ్ ఇందర్ సింగ్లాకు చెరో రూ. 70 లక్షలు అందించింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఆనంద శర్మ, దిగ్విజయ్ సింగ్ వరుసగా రూ. 46 లక్షలు, రూ. 50 లక్షలు అందుకున్నారు. రాయ్‌బరేలీ, వయనాడ్ నుంచి విజయం సాధించిన రాహుల్‌గాంధీ వయనాడ్ సీటుకు రాజీనామా చేసి యూపీ స్థానాన్ని అట్టేపెట్టుకున్నారు. కాగా, ఎన్నికల సంఘం 2022లో చేసిన ప్రతిపాదన మేరకు ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల ఖర్చును రూ. 70 లక్షల నుంచి రూ. 95 లక్షలకు, అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి ఖర్చును రూ. 28 లక్షల నుంచి రూ. 40 లక్షలకు పెంచింది.

## పాకిస్థాన్‌తో చర్చలు జరిపే అంశంపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** పాకిస్థాన్‌తో చర్చలు జరిపే అంశంపై విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఈరోజు నిర్వహించిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాక్‌తో పదే పదే చర్చలు జరిపే కాలం ముగిసిందని ఆయన స్పష్టం చేశారు. పాక్ మనతో ఎలా వ్యవహరిస్తే మనమూ ఆ దేశంతో అలాగే వ్యవహరిస్తామని పేర్కొన్నారు. పాక్‌కు తగిన విధంగా బదులిస్తామన్నారు. పాక్ ఉగ్రవాద చర్యలకు తగిన పర్యవసానాలు ఉంటాయని హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 ముగిసిన కథ అని వ్యాఖ్యానించారు.

జర్మనీలోని దంపతులకు జైశంకర్ హామీ

జర్మనీలో థానేకు చెందిన దంపతులకు చేదు అనుభవం ఎదురైంది. భౌతికంగా హింసించారనే ఆరోపణలతో వీరి కూతురిని జర్మనీ ప్రభుత్వం సంరక్షణ కేంద్రానికి తరలించింది. ఆ చిన్నారి 36 నెలలుగా అక్కడే ఉంటోంది. ఈ విషయాన్ని ఆ తల్లిదండ్రులు స్థానిక ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన కేంద్రమంత్రికి తెలియజేశారు. ఆ చిన్నారిని, తల్లిదండ్రులను సాధ్యమైనంత త్వరగా భారత్‌కు రప్పిస్తామని జైశంకర్ హామీ ఇచ్చారు.

## టార్గెట్ కాంగ్రెస్.. మళ్లీ జనంలోకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మొదటి పేజి తరువాయి

అంతేకాదు, ఓటమి తర్వాత నిరాశలో కూరుకుపోయిన కేడర్‌లో ఉత్తేజం నింపేందుకు కూడా ఈ పర్యటన ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, లోక్‌సభ ఎన్నికల్లో దారుణ పరాభవం, ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ వంటి వాటితో బీఆర్ఎస్ పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయింది. దీనికితోడు ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు కొందరు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉనికి కోసం బీఆర్ఎస్ పోరాడుతోంది. పార్టీ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ వంటి నేతలు ప్రజాక్షేత్రంలో ఉండి పోరాడుతున్నప్పటికీ పెద్దగా స్పందన రావడం లేదన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్ జిల్లాల పర్యటనకు రెడీ అయినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఖర్గే గారూ... తెలంగాణ ప్రభుత్వానికీ సలహా ఇవ్వండి

మొదటి పేజి తరువాయి

మహబూబ్ నగర్ పట్టణ సమీపంలో ఇళ్లను కూల్చివేసిన ఘటనపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గతంలో బుల్డోజర్ పాలనపై ఖర్గే చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఒకరి ఇంటిని కూల్చివేసి, వారి కుటుంబాన్ని నిరాశ్రయులను చేయడం అమానవీయం, అన్యాయం" అని ఖర్గే గతంలో ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలోనూ చట్టం, న్యాయవ్యవస్థ పట్ల తీవ్ర ధిక్కారం కనిపిస్తోందని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలో పేదలకు చెందిన 75 ఇళ్లను తెల్లవారుజామున 3 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన ఈ నిరుపేదల్లో 25 కుటుంబాలు వికలాంగులవేనని తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా కేటీఆర్ పోస్ట్ చేశారు. సరైన విధివిధానాలు లేని చట్టం చట్టమే కాదన్నారు. దయచేసి తెలంగాణను ఈ దేశంలో మరో బుల్డోజర్ రాజ్యంగా మారకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వండని ఖర్గేకు సూచించారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిన ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం కూలిన ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ క్షమాపణలు కోరారు. ఈ ఘటనపై తాను శిరస్సు వంచి క్షమాపణ చెబుతున్నానన్నారు. శివాజీ కేవలం మహారాజు మాత్రమే కాదని, ఆయన గౌరవనీయమైన వ్యక్తి అన్నారు. మహారాష్ట్రలోని పాల్‌ఘర్‌లో వద్వన్ ఓడరేవు,ఇతర ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఛత్రపతి శివాజీని తమ పూజ్య దైవంగా ఆరాధించే వారందరి మనోభావాలు ఈ విగ్రహం కూలిపోవడం వల్ల దెబ్బతిని ఉంటాయి... అందుకే నేను క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. "మన సంస్కృతి భిన్నమైనది. మనకు గౌరవనీయ వ్యక్తులు, దైవం కంటే గొప్పది ఏదీ లేదు" అని స్పష్టం చేశారు. గత ఏడాది నేవీ డే (డిసెంబర్ 4) నాడు సింధుదుర్గ్ జిల్లా మల్వాన్ తహసీల్‌లోని రాజ్‌కోట్ కోటలో ప్రధాని మోదీ 35 అడుగుల శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఈ విగ్రహం నాలుగు రోజుల క్రితం కుప్పకూలింది. అదే స్థలంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని పునర్నిర్మిస్తామని మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తెలిపారు.

## కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తనపై 109 కేసులు పెట్టిందని, రెండుసార్లు జైలుకు పంపిందని, కేసీఆర్ కుటుంబాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. నాగోల్‌లో నిర్వహించిన బీజేపీ వర్క్ షాప్‌నకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ కోసం పని చేసే వారిని కాంగ్రెస్, బీఆర్ఎస్ గుర్తించవన్నారు. ఆ పార్టీల తీరును కార్యకర్తలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని విమర్శించారు. అందరికీ రుణమాఫీ చేయలేదని, ఈ అంశంపై అంతా చర్చ సాగుతోందన్నారు. అందుకే హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తున్నారని ఆరోపించారు. ఒవైసీ విద్యా సంస్థల విషయంలో మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల టార్గెట్ తామేనని... అందుకే ఆ రెండు పార్టీలు మీరు బీజేపీతో కలిసిపోయారంటే మీరు బీజేపీతో కలిసిపోయారంటూ పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నాయన్నారు. మద్యం పాలసీ కేసులో జైల్లో ఉన్న కవితకు బెయిల్ రావడానికి బీజేపీయే కారణమని కాంగ్రెస్ చెబుతోందని, కానీ వ్యక్తులు, ప్రభుత్వాలు ఇచ్చే సూచనలతో కోర్టులు తీర్పులు ఇవ్వవని గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ కలవడం పక్కా అని జోస్యం చెప్పారు. ఓబీసీని దేశ ప్రధానిగా చేసింది బీజేపీయే అన్నారు. బీజేపీ ఏం చేసిందో చెప్పి సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో పని చేస్తోందన్నారు.

అవమానాలను తట్టుకొని ధర్మం కోసం, దేశం కోసం నిలిచిన పార్టీ

ఎన్నో అవమానాలను తట్టుకొని, దేశం కోసం, ధర్మం కోసం నిలిచిన పార్టీ బీజేపీ అని బండి సంజయ్ స్పష్టం చేశారు. భారతదేశం మరిన్ని ముక్కలు కాకుండా అడ్డుకున్న పార్టీ బీజేపీయేనని వివరించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంబేద్కర్ కలలకు రూపం ఇచ్చిన పార్టీ మనదేనని అన్నారు. అశాంతికి, అల్లకల్లోలాలకు కారణమైన ఆర్టికల్ 370ని రద్దు చేశామని వెల్లడించారు. నాడైనా, నేడైనా, ఏనాడైనా దేశం కోసం, ధర్మం కోసం పరితపించే ఏకైక పార్టీ బీజేపీయేని ఉద్ఘాటించారు.

## చంద్రబాబు.. ఇకనైనా మేల్కోండి

కాలేజ్ హాస్టల్ వాష్ రూమ్ లో హిడెన్ కెమెరాల ఘటన కలకలం రేపుతోంది. తమ జీవితాలను నాశనం చేశారని.. తమకు న్యాయం చేయాలని విద్యార్థినులు ఆందోళన చేస్తున్నారు. ఓ విద్యార్థి, విద్యార్థినిలు కలిసి కెమెరా అమర్చారని వారు ఆరోపిస్తున్నారు. హిడెన్ కెమెరాలు పెట్టిన విద్యార్థి, అతనికి సహకరించిన విద్యార్థినిపై చర్యలు తీసుకోవాల్సిందేనని విద్యార్థినిలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై తాజాగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ట్విట్టర్ వేదికగా ఈ ఘటనపై ఆయన స్పందిస్తూ.. " చంద్రబాబుగారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లో విద్యావ్యవస్థలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలపై నిర్లిప్తత, కాలేజీలపై పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతిపక్షపార్టీపై బురదజల్లుడు వ్యవహారాలు, రెడ్‌బుక్ రాజ్యాంగం అమల్లో ప్రభుత్వ పెద్దలు, యంత్రాంగం అంతా మునిగిపోయి పాలనను గాలికొదిలేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ సహా గవర్నమెంటు రెసిడెన్షియల్ స్కూళ్లలో కలుషితాహారం కారణంగా వందలమంది విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నా, వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందన అత్యంత దారుణంగా ఉంది. ముఖ్యమంత్రి కొడుకే విద్యాశాఖ మంత్రి కావడంతో అసలు ఏమీ జరగలేదన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పిల్లలకు నాణ్యతతో, రోజూ ఒక మెనూతో పెట్టే మధ్యాహ్న భోజనం, గోరుముద్ద పథకాన్నీ అత్యంత ఘోరమైన కార్యక్రమంగా మార్చేశారు. మరోవైపు గుడ్లవల్లేరు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలలో హిడెన్ కెమెరాలు పెట్టినట్టుగా వస్తున్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. విద్యార్థుల జీవితాలను అతలాకుతలంచేసే ఘటన ఇది. చంద్రబాబుగారూ ఇకనైనా మేలుకోండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకండి. వారి భవిష్యత్తును పనంగా పెట్టకండి" అని ట్విట్ చేశారు.

## అమ్మాయిల వాష్ రూంలో సీక్రెట్ కెమెరా... విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇది మన ఇంట్లో ఆడబిడ్డలకు వచ్చిన కష్టం అని భావించి, నిజాలు నిగ్గుతేల్చాలని పేర్కొన్నారు. తద్వారా ఆందోళనలో ఉన్న విద్యార్థినుల్లో ఒక భరోసా కల్పించాలని అన్నారు. ఇక, విద్యార్థినుల ఫిర్యాదును కాలేజి యాజమాన్యం పట్టించుకోలేదనే ఆరోపణలపైనా విచారణ జరపాలని ఆదేశించారు. యాజమాన్యం నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. విద్యార్థినుల వద్ద ఆధారాలు ఉంటే నేరుగా నాకు పంపండి అని చంద్రబాబు సూచించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై ప్రతి మూడు గంటలకు ఒకసారి తనకు రిపోర్ట్ చేయాలని చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. కాగా, ఈ వ్యవహారంలో దర్యాప్తు కోసం కృష్ణా జిల్లా పోలీసులు ఓ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందానికి గుడివాడ క్రైమ్ విభాగం సీఐ రమణమ్మ నేతృత్వం వహిస్తారని జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ప్రకటించారు. ఈ బృందంలో ఐదుగురు సాంకేతిక నిపుణులు కూడా ఉన్నారు. ఈ స్పెషల్ టీమ్ గుడ్లవల్లేరులోని ఇంజనీరింగ్ కాలేజిని సందర్శించి దర్యాప్తుకు శ్రీకారం చుట్టింది. హిడెన్ కెమెరా ఆరోపణల నేపథ్యంలో, తాము నాన్ లినేయర్ జంక్షన్ డిటెక్టర్ (ఎన్ఎల్ జేడీ)ని ఉపయోగిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. త్వరలోనే ఈ కేసును పరిష్కరిస్తామని చెప్పారు.

## దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు

మొదటి పేజి తరువాయి

విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో 50 శాతానికి పచ్చదనం పెరగాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు.

మొక్కల జాతుల ఎంపిక కీలకం

వన మహోత్సవం కార్యక్రమంలో నాట బోయే మొక్కల జాతుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు. దేశీయ జాతులను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. స్థానిక వృక్ష జాతులకు చెందిన మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చని అన్నారు. పర్యావరణ సమతుల్యత, మానవ ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లం అవుతామని చెప్పారు. మన దేశ భౌగోళిక పరిస్థితులకు విరుద్ధంగా ఉండే అన్య జాతుల మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. వేగంగా పెరుగుతాయని, ఎవెన్యూ ప్లాంటేషన్ అని, నిర్వహణ ఖర్చులు తక్కువ అనే కోణంలో గత దశాబ్ద కాలంగా కోనో కార్పస్, ఏడు ఆకుల పాల, మడగాస్కర్ ఆల్మన్, ఆస్ట్రేలియా తుమ్మ వంటి అన్యజాతుల మొక్కలను నాటారనీ అయితే వీటి వల్ల పర్యావరణానికి మేలు కంటే కూడా కీడు అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారన్నారు. అన్య జాతుల మొక్కలు- భూగర్భ జలసంపద మీద ప్రభావం చూపడంతోపాటు మనిషికి ఆరోగ్యపరంగానూ ఇబ్బందులు తెస్తాయని చెప్పారు. అరబ్ దేశాల్లో పచ్చదనం కోసం కోనోకార్పస్ జాతి మొక్కలను విరివిగా పెంచారని, అయితే తర్వాత వాటి దుష్ప్రభావం అర్థం చేసుకొని అరబ్ దేశాలే ఈ మొక్కను వద్దనుకొని నిషేధించాయని గుర్తు చేశారు. దేశంలోనూ తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అస్సాం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్‌ను నిషేధించాయన్నారు. కార్తీకమాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవం వేళ దేశీయ జాతుల మొక్కలను, అందరికీ మేలు చేసే మొక్కలను విరివిగా పెంచుదామని పిలుపు నిచ్చారు. కానుగ, వేప, రావి, చింత, ఉసిరి, శ్రీగంధం, మర్రి, అశోక, రేలా, దిరిసెం మారేడు, నేరేడు, దేవకాంచన, తెల్లమద్ది, మామిడి, కదంబం, జమ్మి, సీత అశోక, వెలగ, సీతాఫల వంటి ఎన్నో మనకు ఉపయోగపడే మన జాతుల మొక్కలను పెంచుదామన్నారు.

## భారత న్యాయ వ్యవస్థపై నాకు అత్యంత గౌరవం ఉంది

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్, బీజేపీల ఒప్పందంలో భాగంగానే కవితకు బెయిల్ వచ్చిందంటూ రేవంత్ అన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలను ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నేత తరపు న్యాయవాది ప్రస్తావించగా... సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలాంటి వ్యాఖ్యలు న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని తగ్గిస్తాయని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలతో తమకు సంబంధం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి న్యాయస్థానాల పట్ల గౌరవంగా ఉండాలని చెప్పింది. న్యాయవ్యవస్థపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు.

## టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు

### రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, :** యాదగిరిగుట్ట(యాదాద్రి) శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధిపై తెలంగాణ సీఎం




రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. 'స్పీడ్' ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశానికి సీఎస్ శాంతి కుమారి, మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ రమేశ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. హెల్త్, ఎకో, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక అభివృద్ధికి నూతన విధానం రూపొందించాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని, ఎకో, టెంపుల్ పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. హెల్త్ టూరిజంను అభివృద్ధి చేయాలన్న రేవంత్ రెడ్డి.. హైదరాబాద్ బయట మరో జూపార్క్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మరోవైపు, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో పెండింగ్ పనుల వివరాలు ఇవ్వాలని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై వివరాలు సమర్పించాలన్నారు. ఆలయ రాజగోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులను అర్ధాంతరంగా ఆపవద్దని స్పష్టం చేశారు. వైటీడీఏ, యాదగిరిగుట్టకు సంబంధించి పూర్తి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డికి వేములవాడ రాజన్న ఆలయ అర్చకుల ఆశీర్వచనం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు. ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు కేటాయించినందుకు విప్ ఆది శ్రీనివాస్, ఆలయ అర్చకులు, అధికారులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ విస్తరణ ప్రణాళికలు, నమూనాపై శృంగేరి పీఠం అనుమతి తీసుకోవలసి ఉందని వివరించగా, వెంటనే అనుమతి తీసుకుని అందుకు సంబంధించిన పనులను చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి చెప్పారు. సీఎంను కలిసినవారిలో వేములవాడ రాజన్న ఆలయ ఈవో వినోద్, స్థపతి వల్లినాయగం, ఈఈ రాజేష్, డీఈఈ రఘునందన్, ఆలయ ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, తదితరులు ఉన్నారు.

## అడవుల్లో అడుగుపెడితే స్మగ్లర్లకు అదే చివరి రోజు



**అమరావతి,:** శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్ వద్ద ఏకో పార్కులో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్. ఈ సందర్భంగా చంద్రబాబు, రావి వేప చెట్లను నాటారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. తనకు ఎంతో ఇష్టమైన కార్యక్రమం వన మహోత్సవం అని తెలిపారు. వన మహోత్సవం ఎంతో మహత్తరమైన కార్యక్రమం అని.. ఏ పని చేసినా పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుంటామని తెలిపారు. పచ్చదనం ఆవశ్యకతని విద్యార్థులంతా గ్రహించాలని అన్నారు చంద్రబాబు. రాష్ట్రంలో పచ్చదనం 50% పెరగాలన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ ఏటా రెండు మొక్కలు నాటాలని సూచించారు. ఒకప్పుడు ఇంకుడు గుంతలు తవ్వితే చాలామంది ఎగతాళి చేశారని.. కానీ భూగర్భ జలాలు పెరగాలంటే ఇంకుడు గుంతలు చాలా అవసరం అన్నారు. అటవీ ప్రాంతం క్రమంగా తగ్గిపోతుందని.. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయన్నారు చంద్రబాబు. వైసిపి హయాంలో నదులు, చెరువులు, కొండలను ధ్వంసం చేశారని అన్నారు. ఇకనుండి అడవుల్లో అడుగుపెడితే స్మగ్లర్లకు అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు.

## తిరుమలలో పచ్చదనం కాపాడాలి, టీటీడీ సంచలన నిర్ణయం




**అమరావతి,:** తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు రంగరంగ వైభవంగా నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమలలో మొదటిసారి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు చూడటానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా చూసుకోవాలని, ఆ బాధ్యత టీటీడీ చూసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిసింది. ఇప్పుడు టీటీడీ యాజమాన్యం పలు నిర్ణయాలు తీసుకుంటున్నది. తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని టీటీడీ ఈవో శ్యామల రావు పిలుపునిచ్చారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవంలో టీటీడీఈవో శ్యామలరావు, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం నాడు తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంగణంలో మాను సంపంగి స్థల వృక్షం నాటారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్యామలరావు మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అటవీ విభాగం పరిధిలో రెండు వేలు, రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 12 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. తిరుమలలో సీడ్ బౌల్ కాన్సెప్ట్ ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. టీటీడీ ఆయుర్వేద కళాశాల, ఆయుర్వేద ఆసుపత్రి ఉన్నందున ఈ సంస్థలకు అవసరమైన ఔషధ మొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీపంలో అభివృద్ధి చేస్తాం అని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వందలాది మాను సంపంగి, చందనం, సీతా అశోక మొక్కలను నాటారు. తిరుమలలో మొక్కలను కాపాడటానికి శ్రీవారి భక్తులు కూడా సహకరించాలని టీటీడీ మనవి చేసింది. మొక్కలను భక్తులు జాగ్రత్తగా చూసుకోవాలని, అప్పుడు ఆమొక్కలు పెరిగి పెద్దవి అవుతాయని పలువురు టీటీడీ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు భాస్కర్, శ్రీమతి ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్ తో పాటు అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. ఐఎండీ అలర్ట్



అమరావతి: శుక్రవారం నుంచి ప్రారంభమై.. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ఉపరితల గాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం అంచనా వేసింది. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాలలో భారీ నుండి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. భారీ వర్షంతో పాటు, అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమ మీదుగా ఏకాంత ప్రదేశాలలో గంటకు 30 నుండి 40 కి.మీ వేగంతో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదేవిధంగా సెప్టెంబర్ 2వ తేదీన ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం ప్రాంతాల్లో పిడుగులతో కూడిన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గురువారం ఉదయం మధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో శుక్రవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కూర్మనాథ్ తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో కూడా ఇదే తరహా వాతావరణం నెలకొని ఉంది. రాష్ట్రంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూర్మనాథ్ హెచ్చరిక జారీ చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లో లోపాలున్నాయి



**హైదరాబాద్, :** ఇరిగేషన్ శాఖ రివ్యూ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక కామెంట్స్ చేసారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ నిధులే అధికంగా దుర్వినియోగం అయ్యాయి. ఖర్చు చేసిన నిధులతో కొత్త ఆయకట్టు పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో సాగు నీటి ప్రాజెక్టు లను పూర్తి చేస్తాం. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిదికన పూర్తి చేస్తాం. దేవాదుల ప్రాజెక్టు నుండి.. భువనగిరి పార్లమెంట్ పరిధిలోనీ భూమలకు సాగు నీటిని అందిస్తాం. అలాగే రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సోనియా గాంధీ చేత ప్రారంభిస్తాం అని పేర్కొన్నారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లో లోపాలున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు సోర్సు గా దిగువన ప్రాజెక్టు లను నిర్మించలేము, సాగు నీరు ఇస్తామని హామీ ఇవ్వలేము. ఉమ్మడి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేయడం నా ధర్మం. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని పేర్కొన్నారు మంత్రి ఉత్తమ్.

### టంగుటూరులో కోలాహలంగా

# "వనం మనం" కార్యక్రమం !




టంగుటూరు, (శుభోదయం న్యూస్): 'అన్య జాతుల మొక్కలను పెంచడం మానేద్దాం- దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు' అనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ వన మహోత్సవంలో భాగంగా "వనం మనం" అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం టంగుటూరు గవర్నమెంట్ హై స్కూల్ ఆవరణంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వక్తలు



మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే పచ్చని మొక్కలు పెంచడం ఎంతో అవసరమన్నారు. తద్వారా భావితరాల భవిష్యత్తును కాపాడిన వారవుతామని, కనుక ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మద్దిరాల మమత, ఉప సర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, టిడిపి మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా స్పోక్స్ పర్సన్ తోకల భారతి, జనసేన మండల అధ్యక్షులు కందుకూరి రాంబాబు, పంచాయితీ సెక్రెటరీ ఎన్ జగదీష్ బాబు, ఏపీవో మారెళ్ళ సుభాషిని వారి సిబ్బంది, స్థానిక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పిఎస్ తులసి ప్రభ, పిడి ఎన్ అరుణ, ఇన్చార్జి వి రామారావు, సిహెచ్ రమాదేవి, ఉపాధ్యాయులు జంపాల వెంకటేశ్వర్లు తదితరులు వారి విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధి హామీ కూలీలు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ

## భాగస్వాములు కావాలి పురందేశ్వరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీయే కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పురందరేశ్వరి పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ప్రతి మనిషి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. వనమహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల గోపి శ్రీనివాస్, రాష్ట్ర ఇన్చార్జ్ కొసరాజు,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, మైనారిటీ మోర్చా షేక్ బాజీ, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనం మనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన బోండా ఉమా



విజయవాడ(శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : గుణదల ఉలవచారు కంపెనీ వద్ద 'వనం - మనం' కార్యక్రమం నిర్వహించి కాలువ గట్టున మొక్కలు నాటడం జరిగినది. బోండాఉమామహేశ్వరరావు,విచ్చేసి మొక్కలు నాటడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో ఐదు కోట్ల మొక్కలను నాటేటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినదని , దానిలో భాగంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి భావితరాలకు ఆహ్లాదకరమైనటువంటి వాతావరణాన్ని అందించడానికి అవకాశం ఉంటుందని నేడు ఉన్నటువంటి పరిస్థితులలో వాతావరణ కాలుష్యం వల్ల ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నాయని. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషించి కలుషిత గాలి నుండి భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందజేయడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ప్రజలు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవల్సిన భాధ్యత మన మీద ఉందని తెలిపారు, మానవాళి భవిష్యత్ కోసం చెట్లు నాటవలసిన భాధ్యత మన అందరి మీద ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని సురేష్,జనసేన వీరవల్లి దుర్గాప్రసాద్,సాయి, గౌతమ్, పిన్నమనేని రతీష్.మదు, అమ్మప్ప,ఆది తదితరులు పాల్గొన్నారు.

## సుజనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం పురందరేశ్వరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : పేద ప్రజల కోసం సుజనా ఫౌండేషన్ చేస్తున్న సామాజిక, సేవా, కార్యక్రమాలను ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి కొనియాడారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో గత 15 రోజులుగా భవానిపురం ఎన్డీయే కార్యాలయ ఆవరణలో విజయవంతంగా కొనసాగుతున్న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం పురందేశ్వరి సందర్శించారు. వైద్య శిబిరంలో మహిళలకు జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మానవసేవే మాధవసేవగా భావించి అనేక దశాబ్దాలుగా సుజనా ఫౌండేషన్ వారు అందిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సెప్టెంబర్ 15 వరకు భవానిపురం లోని ఎన్డీయే కార్యాలయంలోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తామని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుజనా ఫౌండేషన్ కోఆర్డినేటర్ వీరమాచనేని కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బొమ్మ కంటి వెంకటరమణ, చింతా బాబి , సృజన్ ,మంతెన తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో వన మహోత్సవం




రాజానగరం, (శుభోదయం న్యూస్): ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య వై శ్రీనివాసరావు హాజరై విశ్వవిద్యాలయ పరిపాలన భవనం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ చెట్ల ఆవశ్యకత పట్ల విద్యార్థులకు అవగాహన పెంచాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. పచ్చని చెట్లు ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి, ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తూ, ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరచుకోవాలన్నారు. మొత్తం నన్నయ ప్రాంగణాన్ని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల విద్యార్థులకు విభజించి మొక్కలు నాటించి వాటిని పరిరక్షించే కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. విద్యార్థులంతా మొక్కలు నాటి వాటిని పర్యవేక్షిస్తూ నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.పి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య డి. జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, ఇంజనీర్ డా.కె.నూకరత్నం, ఎన్.ఎస్.ఎస్ పీఓలు డా.ఎం.గోపాలకృష్ణ, డా.ఎన్.రాజ్యలక్ష్మీ, డా.ఎల్. ముత్యాలనాయుడు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు అంగన్‌వాడీలకు సొంత భవనాలు

### -ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):స్థానిక 47వ డివిజన్‌లోని రెండు అంగన్ వాడీలకు సొంత భవనంలోకి మార్పు చేశారు. ఆ భవనాన్ని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో తమ సతీమణి ఆదిరెడ్డి భవానీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ డివిజన్ పర్యటనకు వచ్చిన సందర్భంగా డివిజన్‌లో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న 1, 2 అంగన్ వాడీలకు సొంత భవానాలు కావాలని విన్నవించగా ఇప్పటికి నెరవేరిందన్నారు. ఆ రెండు అంగన్ వాడీలను సిద్ధార్థ నగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల ఆవరణలో ఒక భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. అంగన్ వాడీకి వచ్చే పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని అంగన్ వాడీ కార్యకర్తలకు సూచించారు. అంగన్ వాడీకి వచ్చింది మొదలు పిల్లలు ఇంటికి చేరే వరకూ వారి బాగోగులు చూసుకోవాలన్నారు. పిల్లలు ఇబ్బందిపకుండా ఉండేందుకు కావాల్సిన సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ బేసరి చిన్ని, మాజీ కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి, స్థానిక టీడీపీ నాయకులు కవులూరి వెంకటరావు, మోతా నాగలక్ష్మి, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మ రక్షణకు మార్షలార్ట్స్...

### -సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు అవసరం

### ఉషు ఛాంపియన్షిప్ పోటీల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): ప్రస్తుత సమాజంలో మహిళల ఆత్మ రక్షణకు మార్షలార్ట్స్ నేర్చు కోవడం చాలా అవసరమని, అలాగే మన సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడాలు దోహదపడతాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక ఫారెస్ట్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హాలులో రెండు రోజుల పాటు జరిగే 9వ ఇంటర్ డిస్ట్రిక్ట ఉషు సీనియర్ అండ్ సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడల వల్ల ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం చేకూరుతుందని, దేహదారుఢ్యం సొంతమవుతుందన్నారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలను వారు ప్రతిఘటించాలంటే మార్షలార్ట్స్ వంటి కళను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఆదిశేషు, కార్యనిర్వాహకులు బి.నరసింహరావు, టీడీపీ నాయకులు అజ్జరపు రమేష్, మరుకుర్తి రవి యాదవ్, హరి బెనర్జీ, జిల్లా ఉషు అసోసియేషన్ అధ్యక్షుడు అజ్జరపు వాసు, కార్యదర్శి ఆర్.సుందరం, పొన్నాడ బాబి, వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడు పింఛన్లు పంపిణి

### కమిషనర్ కేతన్ గార్గ్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలోగల 95 సచివాలయముల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను సంబంధిత సచివాలయ కార్యదర్శుల ద్వారా లబ్ధిదారులకు అందచేయుడం జరుగుతుందని రాజమహేంద్రవరం కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పెన్షన్ పంపిణి కార్యక్రమం ప్రతినెల 1న ఇవ్వాల్సి ఉండగా ఈనెల 1న ఆదివారం సెలవు దినం రావడం వల్ల ఈనెల 31నే (ముందురోజు)శనివారం ఉదయం 5గంటల నుండి పించను దార్లక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఒకవేళ ఎవరికైనా అందని పక్షంలో, తీసుకోలేని క్రమంలో 2వ తేదీన ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ఆదేశముల మేరకు పెన్షన్లు పంపిణి చేసి లబ్ధిదారులకు నగదు రశీదులు అందించబడును. కావున పెన్షన్ దారులు తమ పెన్షన్ కొరకు సచివాలయములకు రానవసరం లేదని తెలియజేయడమైనది.

### తూర్పుగోదావరి జిల్లా అడిషనల్

# ఎస్పీ గా రాజశేఖర్ రావు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్ ):తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గా ఎస్. రాజశేఖర్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందించారు. ఈయన 1989 బ్యాచ్ కు చెందిన వారై ఉండగా విజయవాడ సి.ఐ.డి( రీజనల్ ఆఫీస్) నందు విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో బాగంగా తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులు పట్ల అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### డీఎంహెచ్ఓ డా.వెంకటేశ్వరరావు




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): ప్రస్తుతం వర్షాకాలం అయినందున ప్రజలందరూ ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణ కొరకు ఇంటిలోపల బయట ఆవరణలోను నీటి నిల్వలు ఉంచకుండా జాగ్రత్త పడాలని ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు 1వ సచివాలయ ప్రాంతంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించిన "ఫ్రైడే డ్రై డే" (శుక్రవారం - పొడి వారం) కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బందితో కలిసి డీఎంహెచ్వో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉంటూ వ్యాధులకు గురికాకుండా పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలన్నారు. దోమల కారణంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు ప్రబలకుండా ఇంటి పరిసర వాతావరణంలో నీటి నిల్వలో లేకుండా జాగ్రత్తపడాలన్నారు. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు. ఎవరైనా జ్వర లక్షణాలతో కూడిన అనారోగ్యానికి గురైతే వెంటనే సమీపంలో పీహెచ్సీ వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా చేయించుకోవాలని ఆయన తెలియజేశారు. " ఫ్రైడే డ్రై డే" (శుక్రవారం - పొడి వారం) కార్యక్రమంలో బొమ్మూరు - 1 వ సచివాలయం ప్రాంతంలో ఉన్న మురుగు నీటి కాల్వలో దోమల లార్వా నియంత్రణకు మందును పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బందితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ధవలేశ్వరం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లకి క్యాప్, బెల్ట్, లోగో అందచేత

### -ఎస్పీఎఫ్ యూనిఫామ్ మార్పు

### -జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ మరియూ హెడ్ కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది ఇప్పటివరకు ధరిస్తున్న ఖాకి బారెట్ క్యాప్, రెడ్ లెదర్ బెల్ట్, లోగో మార్పు చేసి కొత్త గా రూపకల్పన చేసినవి అందచెయ్యడం జరిగిందని జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు పేర్కొన్నారు. ఎస్పీఎఫ్ రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు ఆవిష్కరించి హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ లకు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ డాక్టర్ కె నరసింహారావు మాట్లాడుతూ, ప్రత్యేక రక్షణ దళాధిపతి సి ఎం త్రివిక్రమ వర్మ ప్రతిపాదనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హెూం శాఖ జీవో ఎం ఎస్ నెంబర్ 93 ద్వారా ప్రస్తుతం ధరిస్తున్నటువంటి ఖాకి బారెట్ క్యాప్, రెడ్ లెదర్ బెల్ట్ మరియు భుజముపై ధరించే లోగోలో మార్పు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసి యున్నారని పేర్కొన్నారు. ఆమేరకు ఇప్పటినుండి కానిస్టేబుల్ మరియు హెడ్ కానిస్టేబుల్ స్తాయి అధికారులు ఖాకీ బారెట్ క్యాప్ బదులుగా ప్రస్తుతం పోలీసు శాఖలో ధరిస్తున్న మాదిరిగా బ్లూ పీక్ క్యాప్, రెడ్ లెదర్ బెల్ట్ బదులుగా బ్లాక్ లెదర్ బెల్ట్ , భుజానికి ధరించే లోగోలో పూర్ణకుంభానికి బదులుగా గండభేరుండ పక్షి కలిగిన లోగోను సిబ్బంది అందరూ ధరించవలసి ఉంటుందన్నారు. మార్పు చేయబడిన కొత్త యూనిఫామ్ ఆవిష్కరణను ఇకపై సిబ్బంది అందరూ మార్పు చేయబడిన యూనిఫామ్ లనే ధరిస్తారని, ఆ మేరకు చర్యలు చేపట్టడం జరిగిందనీ తెలియజేశారు. ఈ మార్పు పట్ల ఎస్పీఎఫ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ ఈ మార్పు కి కారణమైన దళాధిపతి సీఎం త్రివిక్రమ వర్మ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు పి.వి.ఎస్.ఎ.డి.ప్రసాద రావు, ఒ. కృష్ణయ్య, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, తదితరులు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గ్రామీణ యువత కు స్కిల్ కాలేజ్-

# ఉద్యోగ ఉపాధి శిక్షణ

రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్ భవనం నందు గల, రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజక వర్గ "స్కిల్ కాలేజ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ల సంయుక్త ఆధ్వర్యంలో "సీడాప్-డిడియూ- జికేవై" పథకంద్వారా 18సం నుండి 35 సం. వయోపరిమితి గల గ్రామీణ యువతకు, వృత్తి శిక్షణల ద్వారా, ఉపాధి అవకాశాలను కల్పించేందుకై శిక్షణా తరగతులు సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్నాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా-స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ డా. అల్లంరాజు శ్రీరామచంద్రమూర్తి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతి సదుపాయాలు, స్టడీ, సేఫ్టీ మెటీరియల్స్ ను అందిస్తూ, కన్స్ట్రక్షన్ రంగానికి చెందిన "సర్వేయర్ కోర్స్ కు శిక్షణ మరియు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు. నిర్నీత వేళలో బోధన,ఓ. జె. టి వృత్యంతర శిక్షణలతో శిక్షణా కార్యక్రమం మూడు నెలలు పైగా ఉంటుందన్నారు. ఈ కోర్స్ లకు అనుబంధం గా ఇంగ్లీష్, ఐ.టి, సాఫ్ట్ స్కిల్స్ నూ బోధించడం జరుగుతుందన్నారు. ఈ కోర్స్ లలో ప్రవేశానికి, "సర్వేయర్" కు: ఇంటర్మీడియట్ లేదా ఐ.టి.ఐ సివిల్,డిప్లొమా సివిల్ లేదా బి. టెక్ సివిల్ చేసిన వారు అర్హులు. సర్వేయర్ కోర్స్ లో ప్రవేశం కోరే వారు నమోదుకై :నాక్ ఫాకల్టీ డి.ఎస్.ఎన్. మూర్తి 9666771765 ను సంప్రదించగలరని నైపుణ్యాభివృద్ధిసంస్థ-తూర్పు గోదావరి జిల్లా-స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ డా. అల్లంరాజు శ్రీరామచంద్రమూర్తి ఆ ప్రకటన లో తెలియజేశారు.

## సిబ్బంది సంక్షేమమే పరమావధిగా పనిచేస్తాం

### -పోలీస్ గ్రీవెన్స్ లో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రాజమహేంద్రవరం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేసే రిటైర్డ్ అయిన వారికి మరియు మరణించిన పోలీసు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ గారు గ్రీవెన్స్ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ నందు లేకపోయినా మనమంతా పోలీస్



కుటుంబమేనని, నేను కూడా మీ కుటుంబంలో ఒకడినేనని భావించాలని, రిటైర్డ్ మరియు మరణించిన పోలీసు ఉద్యోగులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా సరే నేరుగా తనను సంప్రదించాలని, వారికి రావలసిన బెనిఫిట్స్ ను తక్షణమే వారికి అందేలాగా తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.వారి సమస్యలను సంబంధిత అధికారుల సమక్షంలోనే అడిగి తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు చేశారు. సిబ్బంది సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు, అడిషనల్ ఎస్పి (అడ్మిన్)ఎస్. రాజశేఖర్ రావు, అడిషనల్ ఎస్పీ(ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డీఎస్పీలు, ఆర్ ఐ లు, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. రఘురాం, ఇతర అసోసియేషన్ సభ్యులు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి, (శుభోదయం న్యూస్) : అనపర్తి నియోజకవర్గం అనపర్తిలో రామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో మరియు అనపర్తి సావరం లలో మిషన్ హరితాంధ్రప్రదేశ్ "వనం -మనం" కార్యక్రమాన్ని ఎన్డియే నాయకులు, అధికారులతో కలిసి శుక్రవారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలు యువత భాగ్యస్వాములు కావాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. పర్యావరనాన్ని పరిరక్షించడానికి ప్రతీ ఒక్కరూ తమ వంతు భాద్యత గా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డియే నాయకులు, అనపర్తి టౌన్, అనపర్తి సావరం ఎన్డియే నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం అవసరం



రాజానగరం, (శుభోదయం న్యూస్): క్రమశిక్షణతో కూడిన విద్య వ్యాసం ప్రతి విద్యార్థి విద్యార్థులకు అవసరమని రాక్ సి రామిక్స్ హెచ్ఆర్ హెడ్ డాక్టర్ టి మనోజ్ కుమార్ పేర్కొన్నారు. గైట్ డిగ్రీ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం, ఎన్ఐపిఎం గోదావరి స్టూడెంట్ చాప్టర్ సంయుక్తంగా అతిథి ఉపన్యాసం క్విజ్ కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాక్ సి రామిక్స్ హెచ్ఆర్ హెడ్ డాక్టర్ టి మనోజ్ కుమార్ మాట్లాడుతూ సోర్ మరియు హొూవర్ అనే పదాల గురించి వివరించారు. విలువలతో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కాకినాడ ఆదా నిగ్రూప్ జీఎం హెచ్ ఆర్ ,డాక్టర్ శేషగిరిరావు, గైట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వల్లి మాధవి, స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ పి ఆర్ కె రాజు, గైట్ డిగ్రీ కళాశాల కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, బీకాం, బి బి ఏ అధ్యాపకులు ఏ హేమ సాయి లత, సిహెచ్ భార్గవి, ఏ. శ్రీనివాస్, బీకాం , బి బి ఏ, బి బి ఏ (డి ఎం) విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు ఎన్ఐపిఎం గోదావరి చాప్టర్ కాకినాడ వారు బహుమతులను అందజేశారు.

## జిజియూలో ముగిసిన వర్క్ షాప్



రాజానగరం, (శుభోదయం న్యూస్): అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఈ) వాణి పథకం కింద గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం లోని గైట్ అటానమస్ కళాశాలలో పెట్రోలియం ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ సౌజన్యంతో గత రెండు రోజులుగా జరుగుతున్న వర్క్ షాప్ శుక్రవారంతో ముగిసింది. విద్యుత్ వాహనాల వేస్ట్ బ్యాటరీ నుంచి పర్యావరణం పై పడుతున్న ఇటీవల పరిణామాలు అనే అంశంపై ఈ వర్క్ షాప్ ను నిర్వహించారు. విజయవాడలోని ఫిక్కీ ఎనర్జీ మేనేజర్ మెహర్అలీ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ బ్యాటరీల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని తెలిపారు. ఎనర్జీ సెక్టార్లో విద్యార్థులకు గల ఉద్యోగ అవకాశాలను వివరించారు. అలాగే ధన్బాద్ లోని ఐఐటి...ఐఎస్ఎమ్ నుంచి, వెల్లూరులోని విఐటి నుంచి ప్రముఖులు హాజరై వివిధ అంశాలపై ప్రసంగించారు. ముగింపు సభలో పాల్గొన్న గైట్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జయానందకుమార్ మాట్లాడుతూ సహజ వనరులను సక్రమంగా వినియోగించుకుంటూ భవిష్యత్ తరాలకు వాటిని అందించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెట్రోలియం ఇంజనీరింగ్ విభాగాధిపతి ఎండి . మహమ్మద్ షరీఫ్, సివో, కార్డినేటర్ డాక్టర్ ఎన్విఆర్ నాగలక్ష్మి, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి. సుబ్రహ్మణ్యం తదిరులు పాల్గొన్నారు.

# సెప్టెంబరు 2 న నదుల పరిరక్షణ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలి

### ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

### -మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): పర్యావరణ పరిరక్షణకు , మానవుని మనుగడకు ప్రాణవాయువునందించే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన వన మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వనమహొూత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహొూత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర రావు, అటవీ శాఖ అధికారి బి.నాగరాజు, ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకటలక్ష్మి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. తొలుత వనమహొూత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టరు , ఎమ్మెల్యే లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 'వృక్షో రక్షిత రక్షితః" అనే సంకల్ప దీక్షతో చెట్లను సంరక్షించడం వలన అవి మానవ మనుగడకు ప్రధానమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వన మహొూత్సవం కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం మన రాష్ట్రం అన్ని ప్రాంతాల్లో వేదికగా జరుపుకుంటున్నా మన్నారు. పాఠశాలలో ఏకో క్లబ్స్ ను ప్రారంభించి మొక్కలు నాటడం, వాటి పరిరక్షణా బాధ్యతలను చేపట్టే విధంగా విద్యార్థుల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మొక్కలు పెంచక పోవడం, వాటిని నరకడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం చూస్తున్నామన్నారు.



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ సమతుల్యతను సంరక్షిద్దామన్నారు.సెప్టెంబరు 2 వ తేదిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా నదుల్లో చెత్త చెదారాన్ని తొలగించడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. నేడు మొక్కలు నాటి సంరక్షించడం వలన రాబోయే రోజుల్లో భవిష్యత్ తరాలు ఆక్సిజన్ తో పాటు వాటి యొక్క ఫలాలను కూడా అందించి పర్యావరణ పరిరక్షణ కు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులందరూ ఆ దిశగా మొక్కలు నాటే కార్యక్రమంలో, సంరక్షణ బాధ్యతలు చేపట్టి కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పరిశ్రమలు ఏర్పాటుతో ద్వారా కార్బన్డయాక్సైడ్ వంటి వాయువును నియంత్రించి ఆక్సిజన్ అందించడంలో చెట్లు ప్రధాన పాత్రను పోషిస్తాయన్నారు. సమాజ హితం కోరే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాతృభాషను కాపాడుకొని వ్యక్తిత్వ వికాసానికి దోహదపడదామన్నారు. ఇటీవలి కుమార దేవం గ్రామములో సినిమా చెట్టు కూలిపోవడంతో వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్న జిల్లా కలెక్టర్ అభినందనీయులని పేర్కొన్నారు. సామాజిక అటవీ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహొూత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నా మన్నారు. జిల్లాలో వనమహొూత్సవ కార్యక్రమాన్ని 60 రోజులు పాటు నిర్వహించుకునే విధంగా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఈ రోజుల్లో వీలున్న అన్ని ప్రదేశాలు మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. నాటిన ప్రతీ మొక్కల్ని బ్రతికించడానికి అవసరమైన ట్రీ గార్డ్, నీటి సౌకర్యం వంటి జాగ్రత్తలను తీసుకోవడం జరుగు తుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలు, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లోనూ, పరిశ్రమల్లోనూ, రహదారి వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటి వాటి సంరక్షించే కార్యక్రమాలను చేపడతామన్నారు. చెట్లు ద్వారానే ఆక్సిజన్ లభ్యమవుతుందని , కోవిడ్ వంటి సమయంలో ఆక్సిజన్ అందుబాటు లేక ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చిందో మనందరికీ తెలుసు అన్నారు. స్వచ్ఛ ఆక్సిజన్ కోసం ఢిల్లీలో ఆక్సిజన్ చాంబర్స్ వచ్చాయన్నారు. పొల్యూషన్ లేని ఆక్సిజన్ ను ఆస్వాదించే దిశగా మొక్కలు నాటడం ద్వారా సాకారం చేసుకోవాలన్నారు. గతంలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే 45 డిగ్రీల టెంపరేచర్ నమోదు చూసేవారమని, నేడు ఆ టెంపరేచర్ రాజమండ్రి వంటి ప్రాంతాల్లో కూడా మనం చూస్తున్నామన్నారు. దీనికి కారణం చెట్లు లేకపోవడమే అని మనం గుర్తించాలన్నారు. ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం మన్నారు.రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, వనం మనం ను మాటలు కాదు చేతల్లో చూపించాల్సి అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. నేడు మొక్కలు నరికివెయ్యడం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంకు ప్రధాన కారణం అన్నారు. మన బాధ్యత గా ఇంటికో మొక్క నాటడం లో అందరం సమిష్టిగా అడుగులు వేయడం ముఖ్యం అన్నారు.రాజమండ్రి సీటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, వన మహొూత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించడం ముఖ్యం అన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుతో ప్రతీ ఒక్కరూ మొక్కని నాటి అభిమానాన్ని చాటుకోవాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ అధికారి బి. నాగరాజు, ఊరంతా వనం ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం అనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు నేడూ వన మహొూత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది 15 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. 230 ఎకరాల్లో నగర వనం ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అటవీ శాఖ జిల్లా అధికారి బి నాగరాజు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దాస్. కె. రామచంద్రరావు , ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకట లక్ష్మి, ఆర్డీఓ కే ఎల్ శివ జ్యోతి, ఐకాన్ రోటరీ క్లబ్ ప్రతినిధి తీగల రాజా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి రెండేసి మొక్కల ను అందచేసి వాటి పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.

## మొక్కలు పెంచడం అందరి సామాజిక బాధ్యత - మంత్రి డోలా పిలుపు

### గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చెట్లను నరికి వేయడం దారుణం



టంగుటూరు, (శుభోదయం న్యూస్): మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి శుక్రవారం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "వనం మనం" వన మహొూత్సవ కార్యక్రమంలో భాగంగా కొండపి నియోజకవర్గ పరిధిలోని జరుగుమల్లి మండలం పంగులూరివారిపాలెంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని కనుక ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. అదేవిధంగా దేశ సంపద అయిన సహజ వనరులను అడవులను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. గత వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెళ్లిన ప్రతి ప్రాంతంలో చెట్లను విపరీతంగా నరికి వేయడం జరిగిందని ఇది అత్యంత దారుణమైన విషయమన్నారు. ఇదిలా ఉండగా పర్యావరణంలో మొక్కలు లేకపోతే మనిషి మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్క పౌరుడు తమ వంతు బాధ్యతగా మొక్కలు పెంచేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా మంత్రి వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు.

## రాయితీపై కొర్ర మరియు ఉలవ విత్తనాలు

### కావలసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు: వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా



యాడికి (శుభోదయం న్యూస్):మండలంలోని రైతులకు 80% రాయితీ మీద కొర్రలు మరియు ఉలవలు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు. ఖరీఫ్ సీజన్లో సరైన సమయంలో వర్షాలు పడని కారణంగా రైతుల కొరకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలు మరియు కొర్రలు ఇస్తున్నారని, విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు తీసుకుని రైతు సేవా కేంద్రంలో ఖరీఫ్ సీజన్లో పంట వేయలేదని స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని అందజేసే విత్తనాలు తీసుకోవచ్చని తెలియజేశారు. ఉలవలు 10 కేజీల బస్తా రాయితీపై 174 రూపాయలు కొర్రలు రెండు కేజీల బస్తా 34.96 పైసలు మాత్రమే అని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి మహబూబాషా తెలియజేశారు.

# సింగరేణిలో బదిలీ వర్కర్లకు తీపి కబురు

## 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణకు ఆమోదం

## సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడి



రామగుండం, ఆగస్టు30, (శుభోదయం న్యూస్): సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న 2364 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా డైరెక్టర్(పర్సనల్)కు ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 1వ, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తుండటం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.సింగరేణిలో కారుణ్య, డిపెండెంట్ ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా సంస్థ లో చేరిన వారికి తొలుత బదిలీ వర్కర్లుగా సంస్థ నియమిస్తోంది. ఏడాది కాలం పనిచేసిన తర్వాత కనీస మస్టర్లు పూర్తి చేస్తే జనరల్ మజ్దూర్లుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తోంది. ఉన్నత విద్యార్హతలు కలిగిన వీరంతా కంపెనీలో ఇంటర్నల్ ఉద్యోగాల ద్వారా పదోన్నతులు పొందడానికి అర్హత లభిస్తుంది. అలాగే క్వార్టర్ల కేటాయింపులో ప్రాధాన్యత ఉంటుంది.

### క్రమశిక్షణతో పనిచేయాలి.. : సీఎండీ శ్రీ ఎన్.బలరామ్

సింగరేణిలో ఒకేసారి 2364 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పిస్తున్నట్లు... ఈ నేపథ్యంలో సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ సూచించారు. ఉద్యోగాల కోసం ఎందరో ఉన్నత విద్యావంతులు నిరీక్షిస్తున్నారని, కానీ సింగరేణిలో సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనరల్ మజ్దూర్లుగా క్రమ బద్ధీకరించినందున ఇంకా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, డ్యూటీలకు గైర్హాజరు కావొద్దని, సమయ పాలన పాటిస్తూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో కంపెనీ ఆధ్వర్యంలో వెయ్యికి పైగా ఇంటర్నల్ ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని.. అర్హులైన వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అన్ని అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కంపెనీ వ్యాప్తంగా కార్పోరేట్ ఏరియాలో 25 మంది, కొత్తగూడెంలో 17 మంది, ఇల్లందులో 9 మంది, మణుగూరులో 21 మంది, భూపాలపల్లిలో 476 మంది, రామగుండం-1 ఏరియాలో 563 మంది, రామగుండం-2 ఏరియాలో 50 మంది, రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో 240 మంది, శ్రీరాంపూర్ ఏరియాలో 655 మంది, మందమర్రి ఏరియాలో 299 మంది, బెల్లంపల్లిలో 9 మందిని రెగ్యులరైజ్ చేయబోతున్నారు.

# దివ్యాంగులకు ఐదు శాతం ఛైర్మన్లు ఇవ్వాలి

## జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణంలోని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఎ.న్డీ.ఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ. కొణిదల పవన్ కళ్యాణ్ ఎ.న్డీ.ఏ కూటమి ప్రభుత్వంలో త్వరలో కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రకటన చేస్తున్న తరుణంలో 100 కార్పొరేషన్ లో ఉన్నట్లయితే దివ్యాంగుల 2016 హక్కుల చట్టం ప్రకారం 5 ఛైర్మన్లు దివ్యాంగులకు ఇవ్వాలి ఒక్కొక్క కార్పొరేటర్ కి 9 డైరెక్టర్లు ఉన్నట్లయితే 900మందికి దివ్యాంగులకు 45 మంది డైరెక్టర్లు కేటాయించాలి ముఖ్యమంత్రి వర్యులు కి. డిప్యూటీ సీఎంకి మరియు మంత్రులకు ఎమ్మెల్యేలకు రాష్ట్రంలో అధికార పార్టీలో పని చేస్తున్న దివ్యాంగుల నాయకులకు దివ్యాంగుల సంఘాల నాయకులకు దివ్యాంగుల అన్నదమ్ములు అక్క చెల్లెల్లు పెద్దవారు అందరూ కలిసి వినతి పత్రం రూపంలో దివ్యాంగులకు ఐదు శాతం ఛైర్మన్ ఐదు శాతం డైరెక్టర్లు ఐదు శాతం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వవలసినదిగా తెలియజేయడమైనది.

# సెప్టెంబర్ ఒకటో తేదీ జరిగే సిద్ధార్థ అకాడమీ ఇంటర్ స్టేట్ కరాటే టోర్నమెంట్ బ్రోచర్ ను ఆవిష్కరించిన మండవ మురళీకృష్ణ



ఒంగోలు, (శుభోదయం న్యూస్): పారిశ్రామికవేత్త మండవమురళీకృష్ణ మాట్లాడుతూ ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడుతున్నాయని అటువంటి వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన ఒంగోలు మహాలక్ష్మి కళ్యాణమండపంలో జరుగుతున్న ఇంటర్ స్టేట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్ను ను నగర ప్రముఖులతో కలిసి ఒంగోలు నిర్మల్ నగర్ లోని తన కార్యాలయం నందు ఆవిష్కరించారు. సిద్ధార్థ కరాటే డు అకాడమీ నిర్వాహకులు నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీ జరిగే ఇంటర్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది కరాటే విద్యార్థులు హాజరవటం గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు దుగ్గినేని వెంకట్రావు మండవ సుందర్ సాయి నంబూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండలాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల ఇన్చార్జి నాగపురి రాజమౌళి గౌడ్, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగొండ మండలంలో అధిక మొత్తంలో సభ్యత్వాలు చేయాలని ప్రతి బూత్ కి 200 మందిని సభ్యత్వం తీసుకునేలా చూడాలని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్తలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పులిసాని తిరుపతి రావు, మెతుకుపల్లి బుచ్చి రెడ్డి, సుదాటి వేణు రావు, బండారి రవి, మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, బండి శీను, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సయ్యద్ గాలిఫ్, కుమారస్వామి గంపల మల్లయ్య, గుర్రం రమేష్, బానోతు రాజేందర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అణువు కోరయ్య, ముష్కి నరేందర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# 5 రూపాల నానాలతో అమ్మవారి అద్భుత రూపాన్ని..

## ఆవిష్కరించి పూజించిన రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా లక్ష్మీదేవి అద్భుత రూపాన్ని ఐదు రూపాల నానాలు(2వేల నానాలు), 10వేలకు పైగా ఉపయోగించి అమ్మ వారి రూపాన్ని రూపొంచి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కలారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, అందరు సంతోషాలతో ఉండాలని చిత్రాన్ని చిత్రించి పూజలు నిర్వహించి అమ్మ వారిని వేడుకున్నామ్మన్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి




పాపన్నపేట, (శుభోదయం న్యూస్) :ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వనదుర్గా ప్రాజెక్టు ఎఫ్ఎన్ కెనాల్ లో శుక్రవారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు..మెదక్ కు చెందిన తూర్పు అనిల్ కుమార్(30)వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గురువారం సాయంత్రం కుటుంబీకులతో కలిసి ఏడుపాయలకు వచ్చి అక్కడే ఉన్నాడు.శుక్రవారం స్నానం చేసేందుకు వనదుర్గ ప్రాజెక్టు ఎఫ్ఎన్ కెనాల్ వద్దకు వెళ్లారు.అనిల్ కుమార్ నీటిలో దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగాడు.అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి స్థానికులకు సమాచారం అందించారు.స్థానికులు గాలించగా ఆచూకీ లభించలేదు.పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటన స్థలానికి వచ్చి గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా నీటిలో మృతదేహం లభ్యమయింది.మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.భార్య కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామిలు నెరవేర్చాలి

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




గోదావరి(శుభోదయం న్యూస్ ):కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకిచ్చిన హామిలను నేరవేర్చలాని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామిల అమలుపై రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టీ విక్రమార్క ఖచ్చితమేన సమాదానం చేప్పాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు డిమాండ్ చేసారు. శుక్రవారం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 8 నేలల కాలం గడుస్తున్న ప్రజలకిచ్చిన హామిలను అమలు పర్చలేదన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలుకాలేదని, వృద్దుల కు 4 వేల ఫించన్ మహిళలకు నెలకు 2500 విద్యార్థులకు స్కూటీలు రైరు భరోసా పెంపు లాంటి హామిల అమలు కోసం ప్రజలందరు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా వస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఖచ్చితమేనా సమాధానం చేప్పాలని డిమాండ్ చేసారు. రామగుండం అభివృద్ధి కోసం తొలి సిఎం కేసీఆర్ కోట్లాధి రూపాయలు వెచ్చిచడం జరిగిందన్నారు. రామగుండం అభివృద్ధి కోసం నవ నిర్మాణ సభ ఎర్పాటు చేసి అప్పటి రాష్ట్ర మంత్రి వర్యులు కేటీఆర్ ద్వారా 30 ఐటీ పార్క్ అంతర్గాం మండల కేంద్రం లో వంద ఎకరాల్లో ఇండస్ట్రీయల్ పార్క్ లకు శంకుస్థాపన చేయుంచామన్నారు. గతంలో మాంజూరైనా అభివృద్ధి కోనసాగించాలన్నారు. రామగుండం ప్రాంతంలో విద్యుత్ ప్లాంట్ ఎర్పాటు కోసం సన్నాహాలు చెయడం సంతోషకరమైన విషయమని, జేన్ కో పని చేస్తున్న ఉద్యోగుల కోరుకునే విధంగా జేన్ కో ద్వారా విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్ధాలన్నారు. జేన్ ప్లాంట్ నిర్మాణం చేపడితే స్దానికంగా యువతకు విద్యుత్ ప్లాంట్ ఉద్యోగ అవకాశాలు పోందే అవకాశం ఉందన్నారు. స్దానిక తిలక్ నగర్లో నిరుపయ్గెగంగా ఉన్న స్కూల్ భవనాన్ని ఉపయ్గెగంలోకి తీసుకురావాలని డిమాండ్ 2019లో ని సింగరేణి సంస్థ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గానికి వస్తున్న డిప్యూటీ సిఎం బట్టీ విక్రమార్క రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు వెచ్చించాలని కోరారు. మాజీ జడ్పీటీసి అముల నారాయణ కార్పోరేటర్ గాధం విజయ బోడ్డు రవీందర్ మేతుకు పిల్లి రమేష్ చల్లగురుగుల మెగిలి నూతి తిరుపతి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ గుంపుల లక్ష్మి యాసర్ల తిమ్షెతి కొడి రామకృష్ణ కిరణ్ జీ పాలమడుగుల కనకరాజ్ అవునూరి వెంకటేష్ రామరాజు తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువత నిర్వహించడం మంచి విషయం

## నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): శ్రావణమాసం సందర్భంగా పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, దీనికి నిర్వాహకులు పూల వర్షంతో నీలం మధుకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ప్రత్యేక పూజలు చేసి ఫలహారం బండి ఊరేగింపును నీలం మధు ముదిరాజ్ ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు అని నీలం తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, మన్నె ప్రభు,నారాయణ రెడ్డి,గోపాల్,ప్రభు,సతీష్, భిక్షపతి,నాగరాజు,గణేష్, సతీష్,మహేష్, నరేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ కట్ట కింద పల్లెలో యారవ శ్రీను ఆధ్వర్యంలో....




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అన్యజాతుల మొక్కలను పెంచడం మానేద్దాం, దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు అనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వన మహోత్సవంలో భాగంగా వనం మనం అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని వెస్ట్ కట్టకింద పల్లె పంచాయితీ పరిధిలో కనిగిరి ఏఎంసీ చైర్మన్




యారవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే పచ్చని మొక్కలు పెంచడం ఎంతో అవసరమని వారన్నారు. తద్వారా భావితరాల భవిష్యత్తును కాపాడిన వారం అవుతామని కనుక ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి రాజారావు, ఏ పీ ఓ మాల్యాద్రి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఆశించిన స్థాయికి ఎదగాలి : డీఈవో రాదాకిషన్




పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ):ఓటమి ద్వారా పొందిన అనుభూతి జీవితంలో ఎప్పుడూ తోడ్పడుతుందని జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ వెల్లడించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారంస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) మండల స్థాయి ఆటల పోటీలు పాపన్నపేట ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో ఘనంగా ప్రారంభమయ్యాయి. అండర్ 14 అండర్ 17 బాలికలకు ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిధిగా జిల్లా విద్యాశాఖాధికారి రాధా కిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటలు ముఖ్యమని అందరూ భావించాలని, శారీరక ,మానసిక వికాసానికి ఆటలు దోహద పడతాయని, జీవితంలో క్లిష్ట పరిస్థితులు ఏర్పడప్పుడు ఆటలలో పొందిన వికాసం తోడ్పడుతుందని,ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. ఓటమి ద్వారా పొందిన అనుభవం ఉపయోగపడుతుందన్నారు. క్రీడలలో పాల్గొని రాష్ట్ర స్థాయి లో పాల్గొని విజేతలుగా నిలవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ , సురేందర్ గౌడ్, అంజా గౌడ్ ,వీరేశం, పద్మ, శ్రీనివాసరావు , ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ భవాని ,వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ నరేష్ ప్రభాకర్, రాజేందర్, మైపాల్,బట్టు రేణుక, ప్రసాద్, పాల్గొన్నారు ,ఈ కార్యక్రమానికి దాతలుగా ఉన్న నరేందర్ గౌడ్ , హైదర్ సాయినాథ్ రావు ,ఖుర్షీద్ లను డీఈఓ, శాలువాతో సన్మానించి అభినందించారు.



# నేడు గోదావరిఖనికి డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గోదావరి (శుభోదయం న్యూస్):: నేడు గోదావరిఖని పట్టణంలోఉదయం 10.20 గంటలకు డిప్యూటీ సి ఎం . శ్రీ భట్టి విక్రమార్క, మంత్రివర్యులు శ్రీ డి.శ్రీధర్ బాబు, శ్రీ పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు శ్రీ హర్కర వేణుగోపాల్ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం నగరానికి విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ.57.50 కోట్లతో వివిధ వార్డుల్లో మంచినీటి సరఫరా లైన్లు, మురుగు నీటి కాలువలు, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్, సిసి రోడ్లు తదితర అభివృద్ధి పనులతో పాటు 33.50 సామర్ధ్యంతో 35 కి.మీ మేర భూగర్భ .మురుగునీటి కాలువ మరియు ఐ అండ్ డి స్ట్రక్చర్ నిర్మాణ పనులకు గోదావరి ఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించే కార్యక్రమంలో శంఖుస్థాపన చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొనడం జరుగుతుంది.

## పర్యావరణ పరిరక్షణ కోసమే వన మహోత్సవ కార్యక్రమం



సిద్ధవటం, (శుభోదయం న్యూస్):మానవ మనుగడకు చెట్లు అవసరం... వనాలు పెంచే ఉద్దేశంతో సమూహం గా అధిక సంఖ్యలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని వనమహోత్సవం అంటారని వైఎస్ఆర్ జిల్లా సిద్ధవటం మండలం, సిద్ధవటం ఎగువపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు, శ్రీ జి. శ్రీహరి అన్నారు. వన మహోత్సవం పేరిట ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో పలుచోట్ల మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన, ప్రతి ఒక విద్యార్థి ఈ వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రతి ఒక ఉపాధ్యాయుడు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోడిపందెం రాయుళ్లు అరెస్ట్

## అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే చర్యలు తప్పవు:

## సిద్ధవటం మండల ఎస్సై చిరంజీవి



సిద్ధవటం, (శుభోదయం న్యూస్):సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ రామస్వామి పల్లె పంట పొలాల్లో కోడి పందాలు ఆడుతున్నట్లు పోలీసులకు గురువారం సాయంత్రం కొంతమంది సమాచారం ఇవ్వడంతో ఆ ప్రాంతానికి స్థానిక మండల ఎస్సై చిరంజీవి ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించి ఏడు మందిని కోడి పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు ఈ సందర్భంగా మండల ఎస్సై చిరంజీవి శుక్రవారం పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ రామస్వామి పల్లె పంట పొలాల్లో కొంతమంది కోడిపందాలు ఆడుతున్నట్టుగా సమాచారం వచ్చిందని ఆ ప్రాంతానికి మా సిబ్బందితో వెళ్లి దాడులు చేయగా కొంతమంది పారిపోయారని7 మందిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న నగదు 24300,5ద్విచక్ర వాహనాలు,8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఆయన అన్నారు మండల పరిధిలో ఎర్రచందనం, లిక్కర్, ఇసుక మాఫియా,గంజాయి వంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే వారిపై ఉక్కు పాదం మోపుతామని ఆయన హెచ్చరించారు.

## సి ఎస్ పురం కేజీబీవీలో కోలాహాలంగా వనం మనం కార్యక్రమం



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): అన్యజాతుల మొక్కలను పెంచడం మానేద్దాం, దేశవాళీ జాతుల మొక్కలే పర్యావరణానికి నేస్తాలు అనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వన మహోత్సవంలో భాగంగా వనం మనం అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం కనిగిరి నియోజకవర్గం సి ఎస్ పురం లోని కస్తూర్బా గాంధీ విద్యాలయం లో ఎంపీడీవో, ఎంఈఓ, ఫారెస్ట్ అధికారులు, కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్ షేక్ రేష్మ, కస్తూర్బా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే పచ్చని మొక్కలు పెంచడం ఎంతో అవసరమని వారన్నారు. తద్వారా భావితరాల భవిష్యత్తును కాపాడిన వారం అవుతామని కనుక ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, కస్తూర్బా గాంధి విద్యాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టంగుటూరు నూతన తహసీల్దారుగా ఆంజనేయులు!

### గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు తీరుస్తాం : తాహసీల్దార్



టంగుటూరు, (శుభోదయం న్యూస్): టంగుటూరు మండల తాహసీల్దారుగా ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ వీఆర్వోలు, విఎస్, వీఆర్ఏలు ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.... గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల ఏ కరువు :-



ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు వివేకానంద మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు జీవో కు విరుద్ధంగా రాత్రిపూట డ్యూటీలు వేస్తున్నారని ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. అదేవిధంగా ప్రతి నెల సక్రమంగా జీతాలు అందక పోవడం కారణంగా అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై తాహసిల్దార్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆయన పూర్వాపరాలను పరిశీలించి ఇకముందు ఆ పరిస్థితి తలెత్తకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సుందర్రావు, తేజ, రవి, వేణు, ప్రభాకర్, ఏడుకొండలు, కృష్ణ, పద్మ, శ్రావణి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మన ఊరి కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రిమ్స్ ఆవరణలో అల్పాహారం పంపిణీ



సిద్ధవటం మండలం, (శుభోదయం న్యూస్): మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు పుత్తా సుబ్బారావు కుమార్తె చిన్నారి వెంకట గృతిక గమ్మెదటి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో మనఊరికోసం, బాసట స్వచ్ఛంద సంస్థల



ఆధ్వర్యంలో కడప రిమ్స్ హాస్పిటల్లో వున్న నిరుపేద రోగులకు వారి కుటుంబ సభ్యులకు దాదాపు 180మందికి రిమ్స్ ఆవరణలో అల్పాహారం (పొంగలి, చట్నీ) పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అల్పాహారం తిన్న కొందరు మాట్లాడుతూ రోగులు, వారి తరుపు వచ్చిన కుటుంబ సభ్యులకు ఉచితంగా ఉదయం 7గంటలకే పొంగలి చట్నీ ఏర్పాటు చేసి ఉచితంగా పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి కార్యక్రమం చేయడం వలన నిరుపేద పేషేంట్లకు వారి తరుపున వున్న కుటుంబ సభ్యులకు ఆకలి తీర్చడం చాలా సంతోషంగా వుందని వారు తెలిపారు ఈ ఈకార్యక్రమంలో మనఊరికోసం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్, బండి శ్రీ క్రిష్ణయ్య, బాసట స్వచ్ఛంద సంస్థ సభ్యులు కానల ఈశ్వరయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్వయం కృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన షేక్ నాయబ్ రసూల్




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణ సమతుల్యతను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ అన్నారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో పర్యావరణాన్ని పరిరక్షించాలని లక్ష్యంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎన్డీఏ కూటమి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, కొండిశెట్టి వెంకట రమణయ్య, ఎలమందల రహిమల్ల, లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచన మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మొక్కలు నాటడం ఎంతో గర్వించదగ్గ విషయం అని నాయబ్ రసూల్ నీ నాయకులు అభినందించినారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం పచ్చని పుడమిని భావితరాలకు అందిద్దాం అన్నారు. ఎక్కడ చూసినా చెట్లను నరుకుతున్నారని అన్నారు.దట్టమైన అడవుల ను సైతం స్మగ్లర్లు నరికించి కలపను అమ్మడం ద్వారా అడవులు సైతం అంతమవుతుందని అన్నారు. తద్వారా చెట్లు అంతరించి వాతావరణం సమతుల్యత దెబ్బ తింటుందని అన్నారు .ఈ ప్రభావంతోనే వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. దీనిని అధిగమించేందుకు ఉద్యమంలో మొక్కలు నాటాలని అన్నారు. పర్యావరణంలో మార్పులు కారణంగానే నేడు అతివృష్టి అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పర్యవేక్షించాలని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణం లోపిస్తే కాలుష్యం ప్రబలి సకల జీవకోటికి మనుగడ ఉండదని వారు అన్నారు. విరివిగా మొక్కలు నాటడం పాటు వాటిని పరీక్షించి చెట్లుగా మారిస్తే భవిష్యత్ తరాలవారు ఆరోగ్యంగా జీవించగలరన్నారు. ఈ కార్యక్రమంలో మెంట నరసింహారావు, గోళ్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, బంక యోబు, మ%శీ%డ్ల. మల్లికార్జున ,కరీం తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ఘనంగా సత్కరించిన పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ



సిద్ధవటం, ఆగస్టు 30, (శుభోదయం న్యూస్): సిద్దవటం మండలం బొగ్గుడి వారి పల్లి గ్రామపంచాయతీ పాలకొండ్రాయిని పల్లె గ్రామ నివాసి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య శుక్రవారం ఒంటిమిట్ట సర్కిల్ కృష్ణంరాజు నాయక్ ను ఘనంగా శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎస్సై నుండి ప్రమోషన్తో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు మేమందరము అన్ని విధాల శాంతి భద్రత విషయంలో పూర్తిగా సహకస్తామని తెలియజేశారు.

## 2 సెప్టెంబర్ నుండి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం






పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 2 నుండి సభ్యత్వ నమోదులో భాగంగా పిడుగురాళ్ల మండల సభ్యత్వ ప్రముఖగా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కట్టమూరి ఉమామహేశ్వరరావు (ఈ సా)ను పార్టీ నియమించింది.ఈ సందర్భంగా ఈసా మీడియాతో మాట్లాడుతూ 2 సెప్టెంబర్ నుండి భారతదేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుందని కనుక పిడుగురాళ్ల మండల సభ్యత ప్రముఖ నన్ను నియమించారు, బిజెపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అందరూ సభ్యత్వం తీసుకొని వారు కూడా ప్రతి ఒక్కరు ఒక వందమందితో శ్రద్ధతో కార్యక్రమాన్ని జాగ్రత్తగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరు వారి యొక్క బూతుల్లో మరియు వార్డుల్లో వారికి తెలిసిన వారినందరిని సభ్యత్వం తీసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరుతున్నారు.దేశం అభివృద్ధి చెందటానికి ప్రదాని మోడీ నాయకత్వం గట్టిగా బలంగా ఉండటానికి అందరూ కూడ సభ్యత్వంలో భాగస్వాములై అత్యధిక సభ్యత్వలు నమోదు చేసి పార్టీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

## మండల కేంద్రంలో అధ్వానంగా రోడ్లు



నల్లచెరువు, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రం నల్లచెరువులో పలు వీధులలో రోడ్లు అద్వానంగా తయారయ్యాయి.అడుగడుగునా గుంతల ఉండటంతో వర్షపు నీరు, బురద ఎక్కువగా ఉండటంతో వీధులలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వీధి తేలికపాటి వర్షానికే బురదమయంగ మారడంతో వీధి ప్రజలు బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ ఎదురుగా ఉన్న ఓర్వాయి రోడ్డు చిన్న వర్షానికి రోడ్డు మొత్తం చిక్కడ చిక్కడగా తయారవ్వడంతో వాహనదారులు,పాదచారకులకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ వీధిలో తేలికపాటి వర్షానికి నివాస ప్రాంతాల మధ్యలో చెరువులను తలపిస్తోంది.దీంతో బయట నుండి ఇంట్లోకి వెళ్లాలన్న ఇంటి నుండి బయటకు రావాలన్నా పడరాన్ని పాట్లు పడుతున్నారు.గత ప్రభుత్వంలో పార్టీలకు, నాయకులకు అనుకూలంగా ఉన్న కొన్ని వీధులలో మాత్రం రోడ్లను వేశారు.మిగిలిన వాటిని అలాగే వదిలేయడంతో రోడ్డు లేని వీధి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ ప్రభుత్వంలోనైనా పార్టీలకు, నాయకులకు అనుకూలంగా ఉన్న వీధులకు కాకుండా పారదర్శకంగా ఎక్కడ సమస్య ఉందో అక్కడ సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడు రామగుండానికి భట్టి విక్రమార్క

### చౌరస్తా సభ ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



రామగుండం, ఆగస్టు30, (శుభోదయం న్యూస్) : నేడు శనివారం రోజున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రామగుండంలో పర్యటించనున్నారు. ఏర్పాటల్లో భాగంగా ప్రధాన చౌరస్తాలో సభా ప్రాంగణానికి ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రామగుండంలో హెలికాప్టర్లో ఉదయం 10.30 గంట లకు 800 మెగావాట్ల తెలంగాణ జెన్కో ప్లాంటును, 11.05కు మేడిపల్లి మినీ ఓసీపీ, ఆర్జీ-1ను సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12.05 గంటలకు గోదావరిఖని సెక్టార్-2 నైపుణ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం నగరపాలకసంస్థ కార్యాలయంలో ప్రజలతో సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కనీస వేతనాల సలహా మండలి జనక్ ప్రసాద్ -1 జీఎం లలిత్ కుమార్ రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం అనాధ శవాల అంతక్రియలు


### గత వారం రోజులలో మూడు అనాధ శవాలకు అంత్యక్రియలు చేసిన ఎండిఆర్ ఫౌండేషన్

### సమాజంలో మంచి చేయాలని ఉద్దేశంతో పనిచేస్తున్న ఎండిఆర్ ఫౌండేషన్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సమాజంలో నిత్యం ఎన్నో లక్షల జనన మరణాలు సంభవిస్తూ ఉంటాయి. ఉన్నవాళ్లు ఉన్నట్లు, బీద, మధ్యతరగతి కుటుంబాలు, తమ తమ పద్ధతులలో వారి కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉంటారు. ఏదో ఒక కారణంగా తమ ఇంటి నుంచి దూరమై వివిధ వృత్తులలో సాగిస్తున్న జీవితం కొందరైతే, అందరూ ఉండి కూడా ఎవరూ లేనట్లు జీవించే వాళ్ళు కొందరు, ఎక్కడ పుట్టాము, ఎవరికి పుట్టామో తెలియక చిన్నప్పటినుంచి రోడ్లపై తిరుగుతూ అనాధలుగా మారుతున్న వారు కొందరూ, మరికొందరు యాచకులుగా వారి జీవనం సాగిస్తూ ఏదో ఒక రోజు మృత్యువు వారిని కబలిచినప్పుడు యాక్సిడెంట్లలో, అనారోగ్యంతో గాని చనిపోయినప్పుడు వారికి అంత్యక్రియలు నిర్వహించేవారు లేక నిత్యం సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు కొందరిని మేము చూస్తున్నాము. ఆ దేవుడు మా ద్వారా వాళ్లకు అంత్యక్రియలు చేసే అవకాశం కల్పించారని భావిస్తూ గత ఎనిమిది సంవత్సరాలుగా ఎన్నో అనాధ, గుర్తుతెలియని శవాలకు ఎండిఆర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న మాకు గత వారం రోజులలో మూడు అనాధ శవాలకు అంత్యక్రియలు చేయడం జరిగింది.

## కొండపై గుప్త నిధుల తవ్వకాలు, కాలభైరవ విగ్రహం అపహరణ





టేక్మాల్, (శుభోదయం న్యూస్):మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని కారతీయుల కాలానికి చెందిన అతి పురాతనమైన 11వ శతాబ్దానికి చెందిన తుంబురీశ్వరాలయం ఉన్నది. చుట్టుకొండలు కొండలమధ్యలో 300 ఎకరాల విస్తీర్ణంతో కొలను కలిగి ఉంటుంది ఈ కొలను మధ్యలో ఓ పెద్ద గుట్ట ఉంది దానినే దేవతల గుట్టగా పూర్వీకులు పిలిచేవారు. ఈ గుట్ట లోపల పెద్ద పెద్ద గృహాలు ఉంటాయి. గుట్ట పై బాగన దిగంబర బాహుబలి కాలభైరవ విగ్రహం నిటారుగా నిలబడి ఉంటుంది. ఈ విగ్రహం సుమారు 11వ శతాబ్దానికి చెందిందని ఇక్కడ ఉన్న శిలా శాసనాలు తెలుపుతాయి.గతంలో కొంతమంది దుండగులు, నిటారుగా ఉన్న ఏకశిలా దిగంబర బుద్ధ విగ్రహాన్ని దొంగిలించాలని ప్రయత్నించారు. కానీ వారి ప్రయత్నం ఫలించలేదు. అంత సర్దుమనిగింది అనుకున్న క్రమంలోనే శుక్రవారం ఉదయం సూరంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది మేకల కాపరులు మేకల మేతకు ఈ దేవతల కొండపైకి వెళ్లారు. అక్కడ విగ్రహం లేకపోవడంతో చుట్టుపక్కల పొదలలో చూడగా (బులోరా)వాహన టైర్లు పెద్ద పెద్ద కర్రలు వరుస క్రమంలో కనిపించడంతో కాస్త దగ్గరకు వెళ్లి చూడగా విగ్రహాన్ని దొంగిలించారని వారికి అనుమానం వచ్చి సూరంపల్లి వేల్పుగొండ గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా వెంటనే గ్రామ పెద్దలు యువకులు వెళ్లి చూశారు.అక్కడ విగ్రహాన్ని దొంగిలించడం జరిగిందని తెలుసుకున్నారు. ఇరు గ్రామస్తుల పెద్దలు స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయగానే పోలీస్ సిబ్బంది వచ్చి విగ్రహం ఉన్నచోట చుట్టుపక్కల పరిశీలించగా విగ్రహాన్ని తరలించడానికి గల పూజా సామాగ్రి టైర్లు కర్రలు తాళ్లు నీటిలో తరలించడానికి ట్రాక్టర్ ట్యూబుల సహాయంతో విగ్రహాన్ని తీసుకెళ్లినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ ఇరు గ్రామాల ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్సై దయానంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామల మాజీ సర్పంచ్లు బోయిని నారాయణ, కొండ భాగయ్య, గ్రామ పెద్దలు ముకుందరావు దేశ్పాండే, అంజా గౌడ్, బోయిని మల్లేశం, అబ్బనీ సాయిలు, మూడ నర్సింలు, రాజు, అంబయ్య, బ్రహ్మం, సాయా గౌడ్ సాయిలు, ఇరు గ్రామాల పెద్దలు యువకులు ఉన్నారు.

# సిరిపురంలో బదిరుల వివాహం ఆత్మీయంగా ఆశీర్వదించిన పెద్దలు

ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29, (శుభోదయం న్యూస్): ఇరువురికి మూగబాసలే తప్ప నోటితో మాట్లాడుకునే పరిస్థితి లేదు.. అలాగే తమ భావాలను, భావనలను అందరికి పంచడంలో వీరికి వీరే అందెవేసిన చెయ్యి... చదువుకునే సమయంలో ఇరువురు ఒక దగ్గరే విద్యనభ్యసించారు.... ఈ క్రమంలో వీరిమధ్య కుదిరిన స్నేహం బంధం మనసులను ఒక్కటిచేసేలా ప్రేమబంధానికి దగ్గరైంది.... మూగబాసలే అయినా చదువులో ఉన్నతవిద్యను అభ్యసించారు... వీరి మధ్య ఏర్పడిన ప్రేమబంధానికి రాష్ట్రహద్దులు వేరైనా సరిహద్దులు చెరిగిపోయేలా వీరి ప్రేమను మౌనభాషలో పెద్దలకు అర్థమయ్యేలా చెప్పారు... కొంత అంతరం అంతర్యపు వెసులుబాటు జరిగినా చివరకు ఇదుకుటుంబాలు ఇరువురిని ఒక్కటి చేసేందుకు ముందుకు రావడంతో ' జీసస్ ' సన్నిధి లో గురువారం ఒక్కటయ్యారు....వివరాలలోకి వెళితే మధిర సిరిపురం గ్రామానికి వల్లెపోగుగురవయ్య, నాగమణి మండలం చెందిన దంపతుల కుమారుడు మధువంశీ పుట్టుకతో మూగ, చెవుడు కలిగి ఉన్నాడు. ఇతను చదువులో చూపుతున్నఇష్టానికి తల్లితండ్రులు ఇతన్ని ఎమ్మెస్సీ వరకు చదివించారు. హైదరాబాద్లోని బ్రెయిలీ కళాశాలలో చదువుకుంటున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా మార్టూరుకు చెందిన ప్రభుదాసు శేషమ్మల కుమార్తె రజినితో స్నేహం ఏర్పడింది. ఈమె కూడా మూగ, చెవుడు బాదితురాలు.. ప్రస్తుతం మధువంశీ హైదరాబాద్లో ఓ ప్రయివేటు కంపెనీలో కంప్యూటర్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. వీరిరువురి దగ్గరచేసిన స్నేహం, ప్రేమలకు పెద్దలు వీరిని దంపతులుగా చేసేందుకు అంగీకరించడంతో పెళ్ళిపీఠలను ఎక్కారు. వీరి వివాహం అత్యంత ఆదరాభిమానాలతో ఆత్మీయులు, బంధువుల మధ్య చర్చిలో ఒక్కటయ్యారు. ఇరువురు ఒకే విధమైన లోపాలతో ఉన్నా వీరిమధ్య నెలకొన్న అన్యోన్యత అన్ని రకాలుగా సక్రమంగా ఉన్నవారికంటే మెండుగా కనిపించడం వివాహానికి హాజరైన వారిని మనసారా దీవించేలా చేసింది.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి



పాపన్నపేట, ఆగస్టు 30(శుభోదయం న్యూస్):మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మిశారద,న్యాయమూర్తి రీటాలాల్ చంద్ ఏడుపాయల వనదుర్గమ్మ ని శుక్రవారం దర్శించుకున్నారు.వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మాదిగా జర్నలిస్టుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధానకార్యదర్శిగా పరమేష్ గూడెపు.....

జిల్లా నూతన కమిటికి ముఖ్య అతిథిగా

హాజరైన..టి ఎమ్ జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేంధర్





యాదాద్రి భువనగిరి జిల్లా, (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లాలో తెలంగాణ మాదిగా జర్నలిస్టుల ఫోరం మాదిగా ఉప కులాల రాష్ట్ర కార్యదర్శి చుక్క అశోక్ మాదిగ,కడియం నాగయ్య బైండ్ల ఆధ్వర్యంలో.. నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా %వీజీఖీ% రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేంధర్ మాదిగ గారు హాజరై నూతన యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ మాదిగా జర్నలిస్టుల ఫోరం మాదిగా ఉప కులాల ప్రధాన కార్యదర్శిగా అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పరమేష్ గూడెపు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం నూతన ప్రధాన కార్యదర్శి పరమేష్ గూడెపు మాట్లాడుతూ....సంఘం బలోపేతం కోసం రాష్ట్ర అధ్యక్షుల , రాష్ట్ర కార్యదర్శుల ఆదేశాల మేరకు నడుచుకుంటానని అన్నారు.తన ఎన్నికకు సహాకరించిన టియంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేంధర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆయనతో జిల్లా ఉపాధ్యక్షులుగా నీర్మాల సందీప్,జిల్లా కమిటి సభ్యులుగా మందుల నర్సింహా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియంజేఎఫ్ నిర్మాల వెంకటేష్,బాలెంల కళ్యాణి దుర్గయ్య,రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలపై దృష్టి సారించిన హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ సభ్యులు



గోదావరిఖని టౌన్, ఆగస్టు30, (శుభోదయం న్యూస్): అంగన్ వాడీ పిల్లల తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు ఈ రోజు స్థానిక పవర్ హౌస్ కాలనీలో గల రెండు అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించడం జరిగింది.అక్కడ నెలకొన్న అపరిశుభ్ర వాతావరణం మరియు పిల్లలకు ఇస్తున్న పౌష్టిక ఆహారాల్లో ఉన్న లోపాలను గుర్తించి కేంద్రాల నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.కేంద్రాల్లో ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య కన్వీనర్ కడమండ శ్రీహరి,జిల్లా ,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు కర్రావుల రామరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భైరిమల్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించని రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు

### రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ సుబ్బారెడ్డి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):హెూటల్స్, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారపధార్ధములు అందించాలని, నిబంధనలు పాటించని రెస్టారెంట్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి నేతృత్వంలో తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పట్టణములోని కె.ఎఫ్.సి ( దావ్యని ఇంటర్నేషనల్ ఎల్.టీ.డి), సత్య పంచకళ్యాణి పలావ్ హెూటల్( పందలపాక అప్పారావు బిర్యానీ హెూటల్ )ను విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజి మరియు రెవెన్యూ అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖిలు నిర్వహించారు. ఈ దాడుల్లో కె.ఎఫ్.సి హెూటల్లో తయారు చేసి తినడానికి సిద్ధంగా ఉన్న హాట్ మరియు క్రిసపీ చికెన్ నుండి ఒక శాంపిల్ ను, ఫ్రై చేయుటకు ఉపయోగిస్తున్న ఆయిల్ నిల్వల నుండి ఒక శాంపిల్ ను నాణ్యత పరీక్ష నిమిత్తం హైదరాబాద్, నాచారంలోని స్టేట్ ఫుడ్ లాబొరేటరీకి పంపూటకు శాంపిల్ పంపినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. సదరు హెూటల్ నందు ఉపయోగిస్తున్న ఎడిబుల్ అయిల్స్ లో టోటల్ పోలార్ కాంపౌండ్స్ (టి. పీ. సి) మీటర్ రీడింగ్ 25% లోపు వుండాల్సి వుండగా దానికన్న (అనగా 133లీసి వద్ద 38.5%, 151లీసీ వద్ద 39.5% 157లీసి వద్ద 39.5% )



ఎక్కువగా వున్నందున ఫుడ్ సేఫ్టీ అధికారులు జాయింట్ కలెక్టర్ కోర్టు నందు కేసు నమోదు చేశారు.

### సత్య పంచకళ్యాణి పలావ్ హెూటల్......

సత్య పంచకళ్యాణి పలావ్ హెూటల్ (పందలపాక అప్పారావు బిర్యాని) నందు ఫుడ్ సేఫ్టీ అధికారులు సదరు హెూటల్ నందు తయారు చేసి తినడానికి సిద్ధంగా ఉన్నా చికెన్ ఫ్రై నమూనాలను నాణ్యత పరీక్ష నిమిత్తం హైదరాబాద్, నాచారంలోని స్టేట్ ఫుడ్ లాబొరేటరీకి పంపూటకు శాంపిల్ తీసినట్లు తెలిపారు. సదరు హెూటల్ నందు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత పాటించని కారణంగా హెూటల్ యాజమాన్యం వారికి ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీ చేసినారు. సత్య పంచకళ్యాణి పలావ్ హెూటల్ నందు స్టాంప్ లేని తూకం యంత్రం కలిగియుండుట చేత లీగల్ మెట్రాలజి అధికారులు సదరు వేయింగ్ మిషన్ ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. మరియు గృహ అవసరాల నిమిత్తం ఉపయోగించాల్సిన 3హెచ్.పీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గా గుర్తించి మండల సివిల్ సప్లైస్ ఆఫీసర్ మూడు హెచ్.పి. కంపెని కి చెందిన సిలెండర్ లను సీజ్ చేసి 6(ఎ) కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలోని హెూటల్ /రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఎడిబుల్ అయిల్స్ లో టోటల్ పోలార్ కాంపౌండ్స్ (టి. పి సి) మీటర్ రీడింగ్ 25% లోపు వుండవలసి వుండగా దానికన్న ఎక్కువగా వుంటున్నాయని, దాని వలన ప్రజల ఆరోగ్యానికి హానికరం మరియు క్యాన్సర్ వచ్చు అవకాశాలు ఎక్కువ గా వుంటాయన్నారు. కావున టోటల్ పోలార్ కాంపౌండ్స్ మీటర్ రీడింగ్ 25% లోపున వుండేలా రెస్టారెంట్ల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. రెస్టారెంట్లు, బార్ల పరిసరాలు, కిచెన్లు పరిశుభ్రముగా వుంచాలని, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారపధార్ధములు అందించాలని సూచించారు. నిబంధనలు పాటించని రెస్టారెంట్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు ఎస్ఐ జగనాథరెడ్డి, డి.సి.టి.ఓ. నవీన్ కుమార్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రుక్కయ్య, లీగల్ మెట్రాలజి అధికారి బాలాజీ, పి.సి. ఎస్.వలి, కిషోర్, శివ, లోవరాజు, వీరబాబు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించి న్యాయం చేస్తాం

### రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



రాజానగరం, (శుభోదయం న్యూస్): ప్రజలు ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. అమరావతిలో జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం




పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి నెల జనసేన ఎమ్మెల్యేలు అమరావతి లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసే జనవాణి కార్యక్రమంలో పాల్గొంటున్నారు. దీంట్లో భాగంగా బలరామకృష్ణ కూడా పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారం చేసే దిశగా అధికారులతో ఆయనే స్వయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సమస్యలతో పాటు భూ సంబంధిత వివాదాలకు చెందిన సమస్యలు ఫిర్యాదుల రూపంలో ఎమ్మెల్యే బలరామకృష్ణకు అందించడం జరిగింది. దీనిపై సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర లీగల్ సెల్ ఇంచార్జ్ సనక సుబ్రహ్మణ్యం, వీరామహిళ డి. పవిత్ర, జనసేన స్టేట్ జాయింట్ సెక్రటరీ సుంకర రామిరెడ్డి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ మేడిశెట్టి శివ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మాన మహెూత్సవ సమావేశం



పటాన్చెరు( శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డిగ్రీ కాలేజ్ అధ్యాపకుడు డాక్టర్ ఎల్ రాజిరెడ్డి పదవి విరమణ పటాన్చెరు డిగ్రీ కాలేజీలొ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేశారు ఈ సందర్భంగా ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సి అంజి రెడ్డి వారికి శాలువాతో సత్కరించి శుభాభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల ప్రిన్సిపల్ లో లెక్చరర్లు మరియు వారి మిత్రులు దేవేందర్ రెడ్డి, పెంట రెడ్డి, జైపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, రమేష్ గుప్తా, రాంబాబు, ఎస్ రాజు, మరియు తదితర బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను వినాయకున్ని పెట్టనివ్వండి



తనకల్లు (శుభోదయం న్యూస్): వినాయక చవితికి పిల్లలను వినాయకుడిని నిలబెట్టే అలవాటును చేయనివ్వండి. చందాలు అడగటం వల్ల కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయి..షెడ్డు వేయడం వల్ల ఇంజి ఇన్నీరింగ్ స్కిల్స్ పెరుగుతాయి.. వచ్చిన డబ్బులను సరిపోయేవిధంగా ఖర్చు చేయడం వల్ల మనీ మేనేజ్మెంట్ తెలుస్తుంది.కరెంట్ గురించి, &బాక్స్ ల గురించి తెలుస్తుంది. 9 రోజులు కలిసి ఉండటం వల్ల తమ స్నేహితులు ఎలాంటి వాళ్ళు అనే విషయం తెలుస్తుంది.9 రోజులు పూజ చేయటం వలన మన పూజా విధానం,మన సంస్కృతి సాంప్రదాయాలు, మన ధర్మం గురుంచి తెలుస్తుంది. భగవంతుని పైన నమ్మకం పెరగడం వలన, భవిష్యత్తులో తప్పు చేయడానికి భయపడి క్రమశిక్షణతో పెరుగుతారు.ఇలా ఏన్నో,మరెన్నో ఉపయోగాలున్నాయి. ముఖ్యంగా భవిష్యత్ హిందూ జాతి సంరక్షకులుగా ఉంటారు.మీరు ఇచ్చే రూపాయలు 100/కానీ 1000/గాని ఇయ్యలేక వాళ్లను వద్దంటే,ఇన్ని రకాల ప్రయోజనాలకు దూరం అవుతారు.కావున పిల్లలు చందాకు వస్తే తోచినంత సహాయం ఇవ్వండి ఇది మన బాధ్యత.

## జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ సభ్యత్వ సమావేశం



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఈరోజు జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ మండల జనరల్ సెక్రెటరీ వై వెంకటేష్ ముదిరాజ్ మండల ఉపాధ్యక్షులు పూదూరి సుధాకర్ సి హెచ్ వెంకటేష్ యువ మోర్చా అధ్యక్షులు ఎల్లేష్ యువమోర్చా జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ సీనియర్ నాయకులు దేవేందర్ సాయి కుమార్ బూతు అధ్యక్షులు రాము మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## రాష్ట్ర గవర్నర్ ను కలిసిన కదిరి ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు, (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఏస్.అబ్దుల్ నజీర్ ను అమరావతిలోని రాజ్ భవన్ లో శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు బొకే ఇచ్చి పలు అంశాలపై ఆయన రాష్ట్రపతితో చర్చించారు.

## నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం : కోట చంద్రశేఖర్



శ్రీకాళహస్తి, (శుభోదయం న్యూస్): నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నాయి బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలు పెంచినందుకు ప్రభుత్వానికి టిడిపి తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,పార్టీ యువ నాయకుడు దేవరాజులు పాండీదుర్ కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు రూ.25వేలు కనీస వేతనంగా ప్రకటించడం దేవాలయాల పాలక మండలాలలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు. బీసీ డిక్లరేషన్ ను బీసీలకు రక్షణ చట్టంను త్వరగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. క్షవ్రశాలలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్,స్థానిక ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు పోటీపడే శక్తి లేనందున వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం ఇవ్వాలని, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.



# కపూర్ బ్యూటీ నుదిటన నట భూషణ్ రింగ్!



ఖుషీ కపూర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయన్ గా ఎంట్రీ ఇవ్వడానికి ముందే అమ్మడు ఫాలోయింగ్ లోపీక్స్ కి చేరుతుంది. ఇప్పటికే అమ్మడి ఖాతాలో మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇదంతా హీరోయిన్ కాక ముందే..ఇక నటిగా ఎంట్రీ ఇచ్చిన తర్వాత మామ్ ఇమేజ్ తో ఇంకే స్థాయికి రీచ్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టా లో ఇప్పటికే ఖుషీ హాట్ అందాలతో ఎన్నో ఫోటోలను పోస్ట్ చేసింది. తాజాగా అమ్మడు మరో కొత్త ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా మల్టీకలర్ డిజైరన్ ఔట్ ఫిట్ లో మిరుమిట్లు గొలుపుతుంది. టాప్ టూ బాటమ్ సింగిల్ డిజైన్ లో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ ఎంపిక చేసుకున్న యాక్సరసీన్..ముస్తాబైన విధానం చూపరులను ఆకట్టుకుటుంది. ముఖ్యంగా అమ్మడి హెయిర్ స్టైల్ సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. నుదిటిన చిన్న హెయిర్ రింగును యాడ్ చేసింది. నట భూషణ్ శోభన్ బాబు రింగులా హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అమ్మడి ఫాలోవర్లు ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇదే ఏడాది అమ్మడు నటిగా లాంచ్ అవుతుంది. దీంతో ఖుషీ ఇన్ స్టా యాక్టివిటీని మరింత స్పీడప్ చేసింది. వరుస ఫోటో షూట్లతో అలరిస్తుంది. ఫాలోవర్ల సంఖ్యను అంతకంతకు పెంచుకుంటుంది. ఇప్పటికే %-%ది అర్చీస్%-% తో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. అయితే అది ఓటీటీకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో పరిచయం చేసే బాధ్యత కరణ్ జోహార్ తీసుకున్నారు. తన బ్యానర్లోనే హీరోయిన్ గా లాంచ్ చేస్తున్నారు. తొలి సినిమాకంటే ముందే రెండవ సినిమా కూడా అదే బ్యానర్ లో అగ్రిమెంట్ చేసుకున్నారు.





# సోఫాలో తారా జువ్వలా సారా!


బాలీవుడ్ లో పటౌడీ వారసురాలు సారా అలీఖాన్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడి కెరీర్ జెట్ స్పీడ్ తో పరుగులు పెడుతోంది. ఇప్పటికే రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరో మూడు సినిమాలతో ఇదే ఏడాది అలరించడానికి రెడీ అవుతుంది. టోటల్ గా 2024 లో ఐదు సినిమాలతో కుర్ర భామల్లో తానెంత బిజీగా ఉందన్న సంగతి ఆ రకంగా చెప్పకనే చెబుతుంది. కొన్ని కొత్త అవకాశాలు క్యూలో ఉన్నాయి. సమయం కలిసొస్తే స్నేహితురాలు జాన్వీ కపూర్ తరహాలో టాలీవుడ్ లోనూ లాంచ్ అయ్యే అవకాశం ఉంది. సరైన ఛాన్స్ రావాలేగానీ అమ్మడు కూడా రెడీగానే ఉంది. ఇప్పటికే డాడ్ సైఫ్ అలీఖాన్ సౌత్ సినిమాలు టార్గెట్ గా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా పాన్ ఇండియా చిత్రాల్లో భాగమవుతున్నారు. ఇదే ఇమేజ్ తో డాటర్ ని లాంచ్ చేయాలని సైఫ్ భావిస్తున్నాడు. మరి అది ఈ ఏడాది జరుగుతుందా? లేదా? అన్నది చూడాలి. ఇక సారా బ్యూటీ సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. రెట్టించిన ఉత్సాహంతో కొత్త ఫోటోలతో కుర్రకారుని అలరిస్తుంది. డిజైనర్ దుస్తులతో పాటు సంప్రదాయ చీరందంలో తళుక్కున మెరుస్తుంటుంది. ఫ్యాషన్ వరల్డ్ లో నిరంతరం సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవ్వడానికి ప్రయత్నిస్తుంది. తాజాగా అమ్మడు జీన్స్ డిజైన్ ఔట్ ఫిట్ లో తళుక్కున మెరిసింది. మోకాళ్ల నుంచి పాదల వరకూ మ్యాచింగ్ జీన్స్ సాక్సులు...షూస్ ధరించింది. సోఫాలో వివిధ భంగిమల్లో కెమారాకి ఫోజులిచ్చింది. అంతే కాదు వివిధ రకాల దుస్తుల బ్రాండ్ ని ప్రమోట్ చేస్తూ తనమైన మార్క్ బ్యూటీని హైలైట్ చేసింది. అన్నింటికి బ్యాక్ గ్రౌండ్ లొకేషన్ మాత్రం కామన్ గా ఒకటే కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.




# రెడ్ డ్రెస్‌లో అందమైన విలన్




హిందీ బుల్లి తెర ప్రేక్షకులకు పలు షో ల ద్వారా సుపరి చితురాలు అయిన మౌని రాయ్ బాలీవుడ్ లో అడుగు పెట్టి పలు సినిమాల్లో నటించింది. 2006 లో ఏక్తా కపూర్ డ్రామా క్యూంకి సాస్ భీ కభీ బహు థీ తో ఎంట్రీ ఇచ్చింది. పలు డాన్స్ షో లతో పాటు రియాల్టీ షో ల్లో కూడా మౌని రాయ్ సందడి చేసింది. సౌత్ ప్రేక్షకులకు బ్రహ్మాస్త్ర సినిమా ద్వారా మౌని రాయ్ చేరువ అయ్యింది. బ్రహ్మాస్త్ర సినిమాలో విలన్ గా నటించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడంతో పాటు లేడీ విలన్ గా బాగా సెట్ అవుతుంది అంటూ ప్రశంసలు సొంతం చేసుకుంది. నాగిన్ సీరియల్ తో దేశ వ్యాప్తంగా బుల్లి తెర ప్రేక్షకులను అలరించిన మౌని రాయ్ ఐఫా అవార్డ్ తో పాటు రెండు ఐటీఏ అవార్డులను మరియు రెండు ఫిల్మ్ ఫేర్ అవార్డులకు నామినేషన్ లను దక్కించుకుంది. ఈ సంవత్సరం ఇప్పటికే బ్లాక్ అవుట్, వేద మరో సినిమాలో నటించింది. ప్రస్తుతం ఈమె వజిర్టీ అనే విభిన్నమైన సినిమాలో నటిస్తోంది. ఆ మధ్య ఈమెకు ఒక తెలుగు ఆఫర్ వచ్చిందని వార్తలు వచ్చాయి. హిందీ ప్రాజెక్ట్ లతో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమాను కాదన్నట్లుగా అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ విషయమై మౌనీ రాయ్ స్పందించలేదు. నటిగా మౌని రాయ్ ఎంత బిజీగా ఉన్నా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఫోటోలకు కొదవ ఉండదు. చాలా మంది హీరోయిన్స్ మాదిరిగా కాకుండా మౌని రాయ్ చాలా స్పెషల్ ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తక్కువ సమయంలోనే ఎక్కువ మంది ఫాలోవర్స్ ను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. తాజాగా మరో అందమైన ఫోటో షూట్ తో మౌని రాయ్ సోషల్ మీడియాలో సందడి చేస్తుంది. ఈసారి రెడ్ డ్రెస్ లో మౌని రాయ్ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ తో పాటు ఆమె ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తూ ఫోటోలకు లైక్ కొడుతూ షేర్ లు కొడుతున్నారు. ఒకానొక సమయంలో అత్యధిక పారితోషికం అందుకున్న టీవీ స్టార్ గా మౌని రాయ్ నిలిచింది. టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక ఆర్టికల్ లో నాగిన్ సీరియల్ ను ఆమెకు గేమ్ ఛేంజర్ గా అభివర్ణించింది. సినిమా ఇండస్ట్రీలో ఆమె సుదీర్ఘ కాలంగా కొనసాగుతూ వస్తున్నప్పటికీ బ్రహ్మాస్త్ర సినిమా ఆమెకు గేమ్ ఛేంజర్ గా నిలిచింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. భవిష్యత్తులో మౌని రాయ్ సౌత్ లో కూడా నటిస్తుందేమో చూడాలి.



# ఎల్లో చీరలో 'మొదటి సినిమా' హీరోయిన్



2005 సంవత్సరంలో నవదీప్ హీరోగా నటించిన 'మొదటి సినిమా' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ పూనమ్ బజ్వా. తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మంచి గుర్తింపు సొంతం చేసుకుంది. మొదటి సినిమా నిరాశ పరిచిన కూడా వరుసగా ఆఫర్లు వచ్చాయి. అయితే ఈ అమ్మడు వచ్చిన ప్రతి ఆఫర్ ను కమిట్ అవ్వడం వల్ల వరుసగా డిజాస్టర్స్ పడ్డాయి. దాంతో మెల్ల మెల్లగా ఈ అమ్మడి కెరీర్ లో డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు టాలీవుడ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. టాలీవుడ్ లో ఆఫర్లు తగ్గిన వెంటనే కన్నడం, తమిళం మరియు మల యాళం సినిమాల వైపు చూసింది. అదృష్టం కొద్ది టాలీవుడ్ లో దక్కని హిట్స్ మరియు కమర్షియల్ పాత్రలు ఇతర భాషల్లో దక్కాయి. దాంతో వరుసగా అక్కడ సినిమాలు చేసింది. అప్పుడప్పుడు తెలుగు లో కూడా మెరిసింది కానీ ఎప్పటి మాదిరిగానే టాలీవుడ్ ప్రేక్షకులు ఈమె ను తిరస్కరిస్తూ వచ్చారు. సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. తాజాగా మరోసారి అందమైన ఫోటోలతో వార్తల్లో నిలిచింది. ఈసారి ఎల్లో చీర కట్టు తో నడుము అందం చూపిస్తూ, చీరలో ఇంతకు మించి అందంగా ఎవరు ఉండరేమో అన్నంత అందంగా పూనమ్ బజ్వా కనిపిస్తోంది. ఆకట్టుకునే అందం తన సొంతం అంటూ ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. అందమైన ఈ అమ్మడి అందానికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. తెలుగు లో ఇంతటి అందానికి దక్కాల్సిన ఆఫర్లు దక్కలేదు అంటూ కొందరు తెలుగు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటే కొందరు మాత్రం తెలుగు లో కంటే ఇతర భాషల్లో ఈమె ఎక్కువ ఆఫర్లు తెచ్చుకోవడం సంతోషం అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన పూనమ్ బజ్వా 2005 లో మిస్ పూణే కిరీటాన్ని సొంతం చేసుకుంది. మోడలింగ్ చేస్తున్న సమయంలో హైదరాబాద్ కి ఒక ర్యాంప్ షో కోసం వచ్చిన సమయంలో మొదటి సినిమా ఛాన్స్ దక్కిందట. 12వ తరగతి చదువుతున్న ఐదు నెలల సమయం ఉండటంతో ఆ గ్యాప్ లో సినిమాను అంగీకరించి పూర్తి సవా కి హీరోయిన్ మయంలోనే పూనమ్ బజ్గా ఛాన్స్ వచ్చిందట. కాలేజ్ కి పుణెలోని సింబయాసిస్ ఇంటర్చేసిందట. సినిమాల్లో నటిసినిమాల్లో నస్తూ కూడానేషనల్ యూనివర్శిటీలో ఇంగ్లిష్ లిటరేచర్ లో డిగ్రీని పూర్తి చేసింది. ప్రస్తుతం నటనపై పూర్తి దృష్టి పెట్టింది.

